ప్రజాశక్తి

ఆదివారం 23 జులై 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

ప్రకాశం బ్యారేజికి వరద

భూ పోరాటాలకు స్ఫూర్తి మురాల రాజేష్

వార్త 5లో

ప్రజా ఉద్యమాలకు ఆర్‌కె జీవితం అంకితం

వార్త 4లో

వైసిపి నేతల అండతో రెచ్చిపోతున్న భూకబ్జాదారులు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ఆగ్రహం

బుడమేరు ప్రాంతంలో నేతల పర్యటన

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : వైసిపి ప్రజాప్రతినిధుల అండతో నగరంలో భూకబ్జాదారులు రెచ్చిపోతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్, బుడమేరు భూముల కైంకర్యమవుతున్నాయన్నారు. అయినా ప్రభుత్వం, అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. విజయవాడ అజిత్ సింగ్‌నగర్ ప్రాంతంలోని బుడమేరు పరివాహక ప్రాంతంలో కబ్జాలకు గురైన భూములను బాబూరావుతోపాటు పలువురు సిపిఎం నేతలు పరిశీలించారు. స్థానిక ప్రజలతో, బాధితులతో నేతలు మాట్లాడారు. కబ్జాదారుల వద్ద భూములు కొనుగోలు చేసుకుని మోసపోయిన బాధితులు తమ గోడు

(మిగతా 6లో)

విద్యుత్ భారాలపై నేటి నుండి ప్రజాబ్యాలెట్

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఈనెల 23 నుండి 25వ తేదీ వరకు ప్రజాబ్యాలెట్ నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, పశ్చిమ సిటీ కార్యదర్శి బి.సత్యబాబు, ఈస్టు సిటీ కార్యదర్శి బి.నాగేశ్వరరావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. గత నెలలో జరిపిన కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేసినా ప్రభుత్వం బిల్లులు తగ్గించకపోవడాన్ని విమర్శించారు. పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారనీ, మరో పక్క నిత్యావసర సరుకులు, కూరగాయలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగి ప్రజలు సతమతమవుతుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా కరెంట్ ఛార్జీలు పెంచి జనాలపై మరింత భారం పెంచిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని డివిజన్లలోని ప్రధాన కూడళ్ళ వద్ద ఈ విద్యుత్‌ఛార్జీలను వ్యతిరేకిస్తూ జరిగే ప్రజాబ్యాలెట్లలో ప్రజలు, విద్యుత్ వినియోగదారులంతా పాల్గొని తమ నిరసనను తెలియచేయాలని పిలుపునిచ్చారు.

ఎంఎల్‌ఎ జగన్మోహనరావు జన్మదిన వేడుకలు

పుస్తకాలు పంపిణీ చేస్తున్న దశ్యం...

ప్రజాశక్తి కంచికచర్ల : నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు జన్మదిన వేడుకలు వైసిపి ఆధ్వర్యంలో శనివారం కంచికచర్లలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్‌లో వైసిపి కార్యాలయం వద్ద పట్టణ వైసిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు జన్మదిన కేక్‌ను పట్టణ వైసిపి అధ్యక్షుడు, గ్రామ ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు కట్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బషీర్ ఎమ్మెల్యే జన్మదిన కేక్ కటింగ్ చేశారు. స్థానిక ఇందిరా కాలనీ లో మండల పరిషత్ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల సునీత, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, నాయకులు పాల్గొన్నారు. మండలంలోని పరిటాల, కీసర, పెండ్యాల, చెవిటికల్లు తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు.

డిఎంహెచ్‌ఒ ఆకస్మిక తనిఖీ

అంగన్వాడి సెంటర్లో తనిఖీల నిర్వహిస్తున్న డిఎంహెచ్‌ఓ

ప్రజాశక్తి - మైలవరం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుహాసిని శనివారం మైలవరంలో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో భాగంగా దేవుని చెరువులోని అంగన్వాడి కేంద్రాన్ని, నారాయణ నగర్ లోని ఎస్టి బాలికల వసతి గహాన్ని సందర్శించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందుతున్నాయా లేవా అని విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం సందర్భంగా చుట్టుపక్కల పరిసర ప్రాంతాలన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వైద్యాధి కారులకు, అంగన్వాడీ టీచర్లకు సూచించారు.

27న భూ సదస్సు

కరపత్రాలు పంపిణీ చేస్తున్న కోట కళ్యాణ్ తదితరులు

ప్రజాశక్తి - మైలవరం : అసైన్డ్ భూముల ముసాయిదా చట్ట సవరణలో చేసిన మార్పులను వ్యతిరేకిస్తూ ఈనెల 27న మైలవరంలో జరిగే భూ సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ పిలుపునిచ్చారు. భూ సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మైలవరం భూ పోరాట కమిటీ సభ్యులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు వెంటనే భూ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కు కల్పిస్తామని ఈనెల 12వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారని ఈ నిర్ణయం వల్ల అసైన్డ్ భూములు పొందిన నిజమైన దళితులు ఇతర పేదలకు నష్టం జరుగు తుందన్నారు.అభ్యంతరాలను ప్రభుత్వం దష్టికి తీసుకు రావాలని ఉద్దేశంతోనే సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చాట్ల సుధాకర్, పాల్గొన్నారు.

దిగ్విజయంగా 'గడపగడపకూ' పూర్తి

ర్యాలీలో పాల్గొన్న రక్షణనిధి, తదితరులు

ప్రజాశక్తి - తిరువూరు : గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం తిరువూరు నియోజక వర్గంలో దిగ్విజయంగా పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిలి గడ్డ రక్షణనిధి తిరువూరు పట్టణంలో శనివారం వైసిపి నాయకుల, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి బోసుబొమ్మ సెంటర్ వరకు సందడి సందడిగా నిర్వహించిన ర్యాలీలో మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షుడు వెల్లంపల్లి శ్రీనివాసరావు, రాజ్య సభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, జడ్పీ చైర్ పర్సన్ హారిక మాట్లాడారు. ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్న జగన్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని, అయన సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో 77 సచివాలయాల పరి ధిలో 200 రోజులపాటు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని పూర్తి చేసిన రక్షణ నిధిని వారు అభినందించారు. రానున్న ఎన్నికలలో రక్షణనిధిని మూడవసారి కూడా ఎమ్మెల్యేగా గెలిపించాలని వెల్లంపల్లి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

మణిపూర్ ఘటనపై ఆగని నిరసనలు

విజయవాడ నెహ్రూ బొమ్మ సెంటర్‌లో...

ప్రజాశక్తి - వన్‌టౌన్ : బిజెపి రాజకీయ కుట్రలకు రగులుతున్న మణిపూర్‌లో తెగల మధ్య జరుగుతున్న హింసకాం డను ఆపి, శాంతిని నెలకొల్పాలని, మహిళలను వివస్త్రలను చేసి, ఊరేగించి అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి, పశ్చిమ సిటీ కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం వన్‌టౌన్ నెహ్రూ బొమ్మ సెంటర్‌లో మహిళా సంఘం (ఐద్వా) పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి పాల్గొని, మాట్లాడుతూ మణిపూర్‌లో విలువైన ఖరీదు సంపద కలిగిన అటవీ భూమిని కొల్లగొట్టేందుకు కుకి గిరిజన జాతిని నిర్మూలిస్తున్న కేంద్ర ప్రభుత్వం దేశ ఐక్యతను విచ్ఛిన్నం చేసే మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో 51 డివిజన్ సిపిఎం నాయకులు కె.సూరిబాబు, సత్య నారాయణ, సీత, మల్లేశ్వరి, పాల్గొన్నారు.

ఎ.కొండూరులో నిరసన

గొల్లపూడి కమర్షియల్ కాంప్లెక్స్ వద్ద..

గొల్లపూడి కమర్షియల్ కాంప్లెక్స్ వద్ద ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో మనిఫూర్‌లో హింసాకాండను ఆపాలని, మహిళలకు రక్షణ కల్పించాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రామిక మహిళ సమన్వయ కమిటీ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ ఏ.కమల, నాయకులు ఇ.వి.నారాయణ పాల్గొని మాట్లాడారు. రైల్వేస్టేషన్ గడియారం స్తూపం వద్ద రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ధర్నా నిర్వహించగా... గొల్లపూడి కమర్షియల్ కాంప్లెక్స్ వద్ద స్వీపర్స్ యూనియన్, సి.ఐ.టి.యు చేపట్టింది.

కంచికచర్లలో ...

ప్రజాశక్తి ఎ.కొండూరు : మండలమహిళా సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎ.కొండూరు మండలం చీమలపాడు మెయిన్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం ఎ.కొం డూరు మండల కార్యదర్శి ఆళ్ళ ఉమాదేవి మాట్లాడారు. ఈ నిరసనలో రైతుసంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

తిరువూరు : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా), భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్‌ఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో మహిళలు, విద్యార్థినులు తిరువూరులో శనివారం ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం బోసుబొమ్మ సెంటర్‌లో నిర్వ హించిన సభలో ఐద్వా నాయకులు ఎస్.కుమారి, పి. తులసీరాని, ఐలూ, ఎం.మరియమ్మ, ఎం.నాగ మణి, శ్రావణి పాల్గొన్నారు.

విజయవాడ వన్‌టౌన్‌లో ...

పెనుగంచిప్రోలు: సిపిఎం మండల కార్యదర్శి వల్లభ దాసు గురవయ్య ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కార్యదర్శి దారా నాగేశ్వరరావు,గజ్జి పెద్దిరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కంచికచర్ల : ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం కంచికచర్లలో నిరసన ప్రదర్శన చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఎస్.కె. జాహిదా అధ్యక్షతన జరిగిన నిరసన ప్రదర్శనలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు జి.గోపినాయక్ పాల్గొన్నారు.

విజయవాడ లెనిన్ సెంటర్‌లో...

భవానీపురం : సేవ్ మణిపూర్, సేవ్ ఇండియా అంటూ బ్యానర్ చేతబట్టి ఐద్వా, సిఐటియు పశ్చిమ సిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భవానీపురం పుచ్చలపల్లి సుందరయ్య గ్రంథాలయం వద్ద శనివారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమం ఐద్వా నగర అధ్యక్షురాలు కుండనాల శేషమణి, సిఐటియు నగరం నాయకులు, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు పాల్గొని మాట్లాడారు. సిఐటియు నగర నాయకులు ఎస్ సుబ్బారెడ్డి బి. అచ్చేశ్వరరావు, పిచ్చి రెడ్డి శ్రీనివాస్ రవణమ్మ, మురళి, ఎస్‌ఎఫ్‌ఐ యశస్విని తదితరులు పాల్గొన్నారు.

పెనుగంచి ప్రోలులో...

ప్రజాశక్తి - విజయవాడ : లెనిన్ సెంటర్‌లో శనివారం సిఐటీయు సెంట్రల్ సిటీ కమిటీ ధర్నా నిర్వహించింది. పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమానుద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఎ కమల, సిఐటియు సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎంవి సుధాకర్, అధ్యక్షులు కె దుర్గారావు, నాయకులు టి గజలక్ష్మి, ఎంఎన్ పాత్రుడు. శ్రీ లక్ష్మి, దుర్గా లక్ష్మి, షాహేనా పాల్గొన్నారు.

చట్ట సవరణలపై వ్యతిరేకత

ప్రజాశక్తి వీరులపాడు : జుజ్జూరు గ్రామంలో ప్రభుత్వం అసైన్డ్ భూముల ముసాయిదా చట్టాన్ని సవరణ చేసిన మార్పులను వ్యతిరేకించాలని వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోట కళ్యాణ్ అన్నారు. వీరులపాడు దొడ్డ దేవరపాడు గ్రామాల్లో వ్యవసాయ కూలీలతో మాట్లాడారు. నంది గామలో నెల 24 జరిగే వ్యవసాయ భూ సదస్సుపై కరపత్రాలను పంపిణీ చేశారు.

విద్యారంగ సమస్యలపై నిరసన

టప్రజాశక్తి- నందిగామ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నందిగామ ఆర్.డి.ఓ కార్యాలయాన్ని విద్యార్థులు ముట్టడించారు. అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం, విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఎక్కడ సమస్యలు అక్కడే! ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు కూడా ఇవ్వని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే జిల్లావ్యాప్తంగా శాసన మండలి, శాసన సభ్యులు కార్యాలయలు దగ్గర ఆందోళన చేస్తామని ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ నందిగామ డివిజన్ వ్యాప్తంగా ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి ఈ సర్వేలో వచ్చిన సమస్యలపై ఈరోజు ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కానీ సంక్షేమ హాస్టల్స్‌ను కూడా వెంటనే ప్రారంభించాలనీ, మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు, నందిగామ మండల కార్యదర్శి జి.గోపినాయక్, జిల్లా కమిటీ సభ్యురాలు ఎస్.కె.జాహిదా, మండల కమిటీ నాయకులు కష్ణ,జగ్గయ్యపేట మండల అధ్యక్షుడు ఎం.రాజు, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

నిరసన ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

భోజనం పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ఆదేశాల మేరకు 2వరోజు శనివారం పట్టణంలోని అన్నా క్యాంటీన్‌కు రాలేని వద్ధులు, వికలాంగులకు శ్రీరామ్ రాజగోపాల్ ఆధ్వర్యంలో పట్టణంలో నివసిస్తున్న పేదవాళ్లకు వారి నివాసానికి వెళ్లి భోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ వేదుల పూరి అలేఖ్య సైదా, నీలకంఠం రామారావు, షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.

127 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: గరికపాడు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం రాత్రి నిర్వహించిన తనిఖీల్లో హోండా యాక్టివా వాహనంలో తరలిస్తున్న 127 మద్యం బాటిల్స్‌ను చెక్ పోస్ట్ ఎస్ఇబి సిఐ శ్రీహరి స్వాధీనం చేసుకున్నారు. బలుసుపాడు గ్రామానికి చెందిన అమ్మనబోయిన గోపాల రావు తెలంగాణ నుంచి ఈ మద్యం బాటిల్స్ తీసుకు వస్తున్నాడని, 90 ఎం.ఎల్, 180 ఎంఎల్ పేరు మోసిన కంపెనీల బ్రాండ్ల సీసాలు ఇందులో ఉన్నాయని సిఐ వివరిం చారు. పట్టుకున్న వాహనాన్ని, మద్యం బాటిల్స్‌ని, నిందితుడు గోపిని జగ్గయ్యపేట ఎస్ ఇబి కార్యాలయానికి అప్పగించినట్లు ఆయన తెలిపారు.

ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్న కృష్ణ ప్రసాద్...

'సురక్ష'తో మేలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: సంక్షేమ పథకాలకు అర్హులై ఉండి తగిన ధ్రువీకరణ పత్రాలు లేక పథకాలకు దూరంగా ఉన్న నిరుపేదలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా వినూత్నంగా ప్రారంభించారని యువనాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు పేర్కొన్నారు. శనివారం మండలంలోని షేర్ మహమ్మద్ పేట, వేదాద్రి గ్రామ సచివాలయాలలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు జొన్నబొట్ల సతీష్, సొసైటీ అధ్యక్షులు చలమల శ్రీనివాస్, తిరుమలగిరి మాజీ చైర్మెన్ కాకనబోయిన నరసింహారావు, గ్రామ సర్పంచ్ గుడారు పేరయ్య, ఉపసర్పంచ్ భోజ్యా నాయక్, మాజీ జెడ్పిటిసి చల్లా వైకుంఠ రావు, పాల్గొన్నారు.

1100 మంది విద్యార్థులకు వైద్య సేవలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడంతో పాటు, వారికి పూర్తి స్థాయి వైద్య సేవలను అందిస్తున్నట్లు ఆంధ్రా మోటార్ మర్చంట్స్ (అమ్మ) అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వడ్లమూడి వెంకటేశ్వరరావు, సుంకర చంద్ర శేఖర్ తెలిపారు. మొగల్‌రాజ పురంలోని బోయపాటి శివరామ కృష్ణయ్య మునిసిపల్ పాఠశాలలో శనివారం ఉదయం ఎన్‌ఆర్ఐ మెడికల్ కళాశాల అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణు వర్ధన రావు సహకారంతో, స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.లక్ష్మీ చౌదరి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలోని 1,100 మంది విద్యార్థులకు పూర్తిస్థాయి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆంధ్ర మోటార్ మర్చంట్స్ అసోసియే షన్ (అమ్మ) ట్రెజరర్ అన్నే శ్రీను వాస్, మాజీ అధ్యక్షులు బొబ్బా నారాయణ, ఎం.వెంకటేశ్వర రావు, వై.సుబ్బా రావు ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు నిఘా : ఎస్‌పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మహిళలు, బాలికల భద్రత కొరకు కాలేజీలు, బాలికల వసతి గహాల వద్ద మఫ్టీ డ్రెస్సులో ఉన్న పోలీసు టీములతో గట్టి నిఘా ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ పి జాషువా అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బాలికల సంక్షేమ వసతి గహాలు, గురుకులాలు, బాలికల పాఠశాలలు, కాలేజీలు, హాస్టల్స్ లలో భద్రత ప్రమాణాలపై శనివారం అధికారులతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు, బాలికలకు భద్రత సమస్య తలెత్తితే పోలిసుస్టేషనుకు రాకుండా పోలీసులే వెళ్ళి ఫిర్యాదులు స్వీకరించేలా ఆదేశించామని చెప్పారు. విద్యా సంస్థలు, వసతి గహాల వద్ద నోటీసు బోర్డులలో సంబంధిత స్టేషన్ హౌజ్ ఆఫీసర్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఆపద సమయంలో గాని ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించినా ఒక్క ఫోనుతో అదుపులోకి తీసుకుని చట్టపం్మైన కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. సెల్ ఫోన్లో దిశ యాప్ ఇన్స్టాల్ చేసుకుని ఆపద సమయంలో దిశ యాప్, డయల్ 100 లతో పోలీసుల సత్వర సహాయం పొందవచ్చున్నారు. సంబంధిత పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు బాలికలు వసతి గహాల వద్ద భద్రత

ప్రమాణాలైన కరెంటు సప్లై, కాంపౌండ్ వాల్స్, వాచ్మెన్, సీసీటీవీ కెమెరాలను పరిశీలించారాన్నారు. బాలికలతో మమేకమై దిశా చట్టం, దిశ యాప్, డయల్ 100 పై అవగాహన కల్పించటం జరిగిందని చెప్పారు. ఆపద సమయంలో చేపట్టవలసిన చర్యలు, పాటించవలసిన మెళుకువలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.

కుక్క కాంస్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

పెంపుడు కుక్కకు కాంస్య విగ్రహం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : మానవ జీవితంలో ఎవరైనా మరణిస్తే రక్త సంబంధికులే మరచిపోయే ఈ రోజుల్లో చిన్నప్పటి నుండి ఇంట్లో పెంచుకున్న కుక్క చనిపోతే తన జ్ఞాపకాలు మరువలేని ఓ వ్యక్తి కుక్క వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించాడు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం అంపాపురంకు చెందిన సుంకర జ్ఞానప్రకాశరావు అనే వ్యక్తి తన ఇంట్లో చిన్నప్పటి నుండి పెంచుకున్న కుక్క అనుకోకుండా మరణించింది. అయితే పేరుకు కుక్క అయినప్పటికీ ఇంట్లో ఓ మనిషిగా 'అంజి' అనే పేరుతో పిలుస్తూ దానిపై అనుబంధం పెంచుకున్నారు జ్ఞానప్రకాశరావు కుటుంబ సభ్యులు. 5 ఏళ్ళ క్రితం ఇదే రోజు మరణించడంతో తట్టుకోలేకపోయిన ఆ కుటుంబం అంజి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం 5వ వర్ధంతి సందర్భంగా అంజి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి, శాస్త్రీయ బద్ధంగా అంజి ఆత్మకు శాంతి కలగాలని వేద పండితులు చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ ప్రాంత వాసులకు భోజనాలు ఏర్పాటు చేశారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత : ఎంఎల్ఎ

ప్రజాశక్తి పెదపారుపూడి : పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్టు పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ కుమార్ అన్నారు. శనివారం జువ్వన పూడి గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధి కోసం జగనన్న అందిస్తున్న నవరత్న పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి తాసిల్దార్ వి నాగభూషణం, గ్రామ సర్పంచ్ నేలపాల పేరేసు, గోళ్ళ

సోమేశ్వరరావు, పామర్ మార్కెట్ డైరెక్టర్లు చీకుర్తి వరప్రసాద్ ,చేబ్రోలు సుజాత పాల్గొన్నారు.

జాతీయ పతాక దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరులోని జివి అకాడమీ స్కూల్‌లో జివి అకాడమీ సంస్థల చైర్మన్ వెంపటి గోపీచంద్ ఆదేశాలు మేరకు జాతీయ పతాక దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 72 అడుగుల జాతీయ పతాకాన్ని స్కూల్ ప్రాంగణంలో ర్యాలీ చేపట్టారు. మన జాతీయ పతాక విశిష్టతను గురించి, పతాక రూపకర్త పింగళి వెంకయ్య జీవిత చరిత్రను గురించి వివరించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచి జాతీయ భవాని కలిగి ఉండాలని దేశాన్ని గౌరవించాలని ప్రిన్సిపల్ సిహెచ్.శ్రీనివాస్

విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం : గర్భిణీలకు ఆగస్టు 1వ తేదీనుండి అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారం ఇంటికే అందజేస్తారని సిడిపిఓ వెంకటలక్ష్మి తెలిపారు. గన్నవరం గ్రామంలో లోని చింతలపేట కాలనీలోని అంగన్వాడీ కేంద్రాన్ని గన్నవరం సీపీడీఓ వెంకట లక్ష్మి తో కలిసి జడ్పీటీసీ ఏఈ రాణి పరిశీలించారు. కేంద్రాలలో హాజరైన పిల్లలను, గర్భిణీలను ప్రభుత్వం ఇచ్చిన మెను ప్రకారం కోడిగుడ్డు కూర, గ్రుడ్డు, బాలామృతం, వేరుశనగ చిక్కీలు,ఆకుకూరలుతో భోజనం మంచిగా పెడుతున్నారా అని అడిగారు. సూపర్ వైజర్ నాగ పద్మవతి, అంగన్వాడీ కార్యకర్త బి.జ్యోతి, బి అరుణ కుమారి,జి పెర్సీ, మీణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు పాదాభిషేకం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలోని నారాయణ పాఠశాలలో తల్లిదండ్రుల దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఆర్ఐ సత్తిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కె భాషా పాల్గొన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భవిష్యత్తులో తల్లిదండ్రులను ఎలా చూసుకోవాలో, ఎలా సంతోష పెట్టాలో, ఎలా గౌరవించాలో విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు పిల్లలచే పాదపూజ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్ కె భాషా, జోనల్ కోఆర్డినేటర్ లియోన్, ఎకడమిక్ డీన్ జ్యోతి పాల్గొన్నారు.

దింటిమెరకలో 'ఫ్యామిలీ డాక్టర్'

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలం దింటిమెరక గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని 104 మచిలీపట్నం డివిజన్ ఓఈ సందర్శించారు. ఈ శిబిరంలో మందపాకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి పార్వతి రోగులకు బీపీ షుగర్ పరీక్షలతో పాటు సాధారణ వైద్య పరీక్షలు చేసి నెలకు సరిపడా మందులను ఉచితంగా అందించారు. అంగన్వాడి , పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అరబిందో కంపెనీ ప్రతినిధి, 104 మచిలీపట్నం డివిజన్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ కాలారి శ్రీనివాస పెరుమాళ్ళు, ఎంఎల్ హెచ్పి ముక్కు పద్మజ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల మండలం యండకుదురు గ్రామంలో జనన్న సురక్ష కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉమ్మడి కష్ణా, గుంటూరు జిల్లాల రైతు విభాగ జోనల్ ఇన్చార్జ్ కడవకొల్లు నరసింహారావు పాల్గొని దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. సర్పంచ్ ముళ్ళపూడి పట్టాభి రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మల మురళీకష్ణ, ఏఎంసీ చైర్మెన్ వేమూరి వెంకట్రావు, మండల సచివాలయ కన్వీనర్ వేమూరి ప్రవీణ్, ఎంపీటీసీ సిద్దేనేని కుమార్ రాజా, లంకపల్లి, ఘంటసాల పిఏసిఎస్ అధ్యక్షులు గల్లా గిరీష్, వేమూరి రత్నశేఖర్, సర్పంచ్ అంకం మారుతి రావు, తహసీల్దార్ బి.రామానాయక్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని వేమవరం గ్రామ పంచాయతీలో శనివారం 'జగనన్న సురక్షా' కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయము పరిధిలోని పలువురుకి సర్టిఫికెటు అందించారు. ఈ కార్యక్రమములో వేమవరం సర్పంచ్ మన్నెం పద్మావతి, ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు పరసా స్వర్ణ కుమారి, ఉలవలపూడి సర్పంచ్ పామర్తి కన్య భాస్కర రావు , గాదేపూడి సర్పంచ్ వీరణాల లక్ష్మణ రావు, కో-ఆప్షన్ సభ్యులు శ్రీ అబ్దుల్ రహిమాన్ వస్తాన భాషా, చినగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు శివ నాగ జయ ప్రసాద్ పాల్గొన్నారు.

అడ్డుకున్న సర్పంచులు : మండలంలోని వేమవరం గ్రామంలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్నిసర్పంచులు అడ్డుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సురక్ష పథకం ద్వారా లబ్దిదారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ కార్యక్రమంలో ఎన్నికల ప్రచారం చేయడం సబబు కాదని ఉలవలపూడి సర్పంచ్ పామర్తి కన్య భాస్కర్ రావు సభను అడ్డుకున్నారు. సభలో చినగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు నాగు 2024 ఎన్నికల్లో వైయస్సార్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని ప్రచారం చేయటం సభకు విరుద్ధమని ఖండించారు. ఆ గ్రామ సర్పంచ్ మనెం పద్మావతి, ఉలవలపూడి సర్పంచ్ కన్య భాస్కర్ బాయ్ కట్ చేశారు. **ప్రజాశక్తి కోడూరు :** సామాన్య ప్రజలకు అండగా ఉండటమే ప్రభుత్వ ధ్యేయం అని అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. శనివారం కోడూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 3 వ సచివాలయం పరిధిలో ఉన్న గ్రామస్తులకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు సర్టిఫికెట్లు మంజూరు చేశారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా 65 కేజీల భారీ కేక్ ను రమేష్ బాబు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, కోడూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ వెన్న షైని, ఉప సర్పంచ్ ఇంకొల్లు మురళి, ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

'దిశ' యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సాంఘిక సంక్షేమ పాఠశాలలోని విద్యార్థినులకు శనివారం దిశ, ఫోక్సో, ఉమెన్స్ ట్రాఫికింగ్ పై దిశ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా దిశా ఉమెన్ పోలీస్ స్టేషన్ డిఎస్పీ యు నాగరాజు మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజెస్, దిశా యాప్, ఫోక్సో ఉమెన్ ట్రాఫికింగ్ తదితర చట్టాలు వివరించారు. ఆడపిల్లలపై జరుగుతున్న అకత్యాలను ఎదుర్కోవటానికి ఆడపిల్లలు సంసిద్ధులుగా ఉండాలని సూచించారు. సెల్ ఫోన్లకు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని కోరారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులు, క్లిష్ట పరిస్థితులలో దిశ యాప్ తో సంబంధిత పోలీసు స్టేషనుకు తెలియచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం అనిత, సిఐ ఆర్జే రవికుమార్, ఎస్ఐ ఎండి మస్తాన్ ఖాన్, ఎస్ఐ కే హైమావతి, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న దృశ్యం

సామాజిక సేవల్లో ముందంజ

- రోటరీ క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-పమిడిముక్కల : నిరంతరం సామాజిక సేవలు చేయటంలో ఉయ్యూరు రోటరీ క్లబ్ తరపున ముందంజలో ఉంటోందని ఆ క్లబ్ అధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు అన్నారు. పమిడిముక్కల మండలంలోని ఐనంపూడిలో వేణుగోపాల స్వామి దేవస్థానం నిర్మాణానికి రూ.25వేలు చెక్కును ఆయన విరాళంగా క్లబ్, కెపిసి షుగర్ ఫ్యాక్టరీ తరపున అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉయ్యూరు చుట్టుపక్కల రైతుల సంక్షేమం కోసం ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీ తరపున అనేక కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. వేలాదిమంది పేదలకు వివిధ రూపాల్లో సహాయ సహకారాలను అందజేశామన్నారు. పర్యావరణ పరిరక్షణకు రోడ్లకు ఇరువైపులా చెట్లు నాటడానికి పెద్దఎత్తున చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నిరాశ్రయులను ఆర్థికంగా ఆదుకుంటున్నామన్నారు. ఉచిత వైద్య శిబిరాలు వంటివి ఏర్పాటుచేసి పేదలకు ఉచితంగా వైద్య సేవలను అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కెసిపి జనరల్ మేనేజర్ పున్నారావు, సుబ్రహ్మణ్యం, చింతా వీర కోటేశ్వరావు పాల్గొన్నారు.

నేతన్నలను దగా చేస్తున్న ప్రభుత్వం

ప్రజాశక్తి-పెడన : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేనేత కార్మికులకు అనేక రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తే, జగన్ ప్రభుత్వం నేతన్న నేస్తం పేరుతో కార్మికుల్ని దగా చేస్తుందని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. శనివారం స్వగహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఏడాది నేతన్న నేస్తం కింద 81 వేలమంది లబ్ధిదారులుగా పేర్కొన్న ప్రభుత్వం ఈ సంవత్సరం 80 వేలమందికి కుదించడం దారుణమని అన్నారు. అసలు లబ్ధిదారుల జాబితా పారదర్శంగా ఎందుకు ప్రదర్శించడం లేదని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రతిఏటా రూ. 250 కోట్లు బడ్జెట్లో కేటాయించి ఖర్చు పెట్టగా, జగన్ ప్రభుత్వం రూ 170 కోట్లు మాత్రమే నేతన్న నేస్తం కు ఖర్చుపెట్టి ఏ ఇతర పథకం అమలు చేయడంలేదని ఆరోపించారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : ప్రతి ఒక్కరూ సేవా భావం, స్ఫూర్తితో పనిచేయటం ద్వారా దేశం శాంతి సౌభాగ్యాలతో విరాజిల్లుతుందని పమిడిముక్కల మండలం హనుమంతపురం గ్రామంలోని చర్చి పాదర్ పరంజ్యోతి అన్నారు. శనివారం గ్రామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ శాంతికోసం అందరూ కృషిచేయాలని కోరారు. నీతిసూర్యుడు మిసిస్ట్రీస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రైల్వే కార్మికుల పోరాటానికి సిఐటియు మద్దతు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ రైల్వే స్టేషన్లో రక్ష కాంట్రాక్ట్ సంస్థ ఆపివేయ బడిన కాంట్రాక్ట్ కార్మికుల పోరాటానికి శ్రామిక మహిళ సమన్వయ కమిటీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని శ్రామిక మహిళ సమన్వయ కమిటీ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ ఏ. కమల తెలియజేశారు. శనివారం రైల్వే మస్టర్ పాయింట్ వద్ద కాంట్రాక్ట్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న కమల మాట్లాడుతూ కాంట్రాక్టర్ తన మొండి వైఖరి విడనాడి, పాత కార్మికులందరినీ పనిలోకి తీసుకోవాలని కోరారు. పాత కార్మికులంతా 15 ఏళ్లుగా ఈ స్టేషన్ నమ్ముకుని పనిచేస్తుంటే కాంట్రాక్టర్ లాభాల కోసం మహిళా కార్మికులను వీధిన పడేయటం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఇ.వి.నారాయణ ఆదిలక్ష్మి, కార్మికులు పాల్గొన్నారు.

అనుమానంతో భర్తపై దాడి

ప్రజాశక్తి- నందిగామ : భర్తపై అనుమా నంతో మర్మాం గాన్ని కోసినవైనం నంది గామలో శుక్రవారం వెలుగు లోకి వచ్చింది. చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామా నికి చెందిన కోట ఆనంద్ బాబుకి వివాహానంతరం భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో విడిపోయారు. ఐదేళ్ల క్రితం వరమ్మను రెండవ పెళ్ళి చేసుకుని ముప్పాళ్ళలో ఉంటున్నారు. ఐదు నెలల క్రితం నందిగామలో కాపురం పెట్టారు. రాత్రి సమయంలో ఆనంద్ బాబు తన మొదటి భార్య ఇన్స్టాగ్రామ్ వీడియోలు చూస్తుండటంతో తనను పెళ్లి చేసుకుని కూడా ఆమె వీడియో ఎందుకు చూస్తున్నావని ఆనంద్ బాబును భార్య వరమ్మ ప్రశ్నించింది. దీంతో ఇరువురి మధ్య వివాదం పెరిగింది. దీంతో వరమ్మ ఆనంద్ బాబు మర్మాంగాన్ని బ్లేడుతో కోసింది. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు ఆనంద్‌బాబును స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ పరిధిలోని మరు పిళ్ళచిట్టి ప్రాథమిక పాఠ శాల, కస్తూరి సీతా రామయ్య ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వర్క్ బుక్స్ పంపిణీ కార్యక్రమం కార్పొరేటర్ బోయి సత్యబాబు చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. అనంతరం సత్యబాబు మాట్లాడుతూ నాడు - నేడు పథకం ద్వారా ప్రారంభించిన మరుగుదొడ్ల పనులు నిధులు విడుదల కాక పనులు పూర్తి కాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై విఎంసి కమిషనర్‌కి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.అలీమ్బి. జే అరుణ కుమారి ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

51వ డివిజన్‌లో... : 51 డివిజన్లో స్థానిక అన్నపూర్ణ దేవి మున్సిపల్ స్కూల్ నందు శనివారం స్థానిక కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ విద్యార్థులకు సెమిస్టర్ రెండు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ మాట్లాడారు.

తగ్గుముఖం పట్టిన వరద

ప్రజాశక్తి వత్సవాయి : తగ్గుముఖం పట్టిన మున్నేరు వరద, ఎగువప్రాంతాల్లో కురిసిన వర్షాలకు రెండు రోజుల నుండి వరద ఉధతంగా ప్రవహించింది. శనివారం వరద తగ్గుముఖం పట్టింది. ఎగువ ప్రాంతాల్లో వరద తగ్గటంతో దిగువకు వరద క్రమేపీ తగ్గుతుంది. శనివారం వర్షం కూడా ఆగిపోవడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు జన జీవనం ఎక్కడికి అక్కడే స్తంభించి పోయింది. రైతులు నారుమడులకు సన్నద్ధమయ్యారు. బోర్ల కింద మోటార్ల కింద, రైతులు నారుమడలు పోయడానికి సిద్ధమయ్యారు.

ఎరువులను అందుబాటులో ఉంచాలి

ప్రజాశక్తి - తిరువూరు : అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులను రైతులకు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని మండల వ్యవసాయ అధికారులను, రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి సహాయ వ్యవసాయ సంచాలకులు జి.కెనడి ఆదేశించారు. తిరువూరులో శనివారం డివిజన్ పరిధిలోని తిరువూరు, ఎ.కొండూరు, గంపలగూడెం మండలాలలోని రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి 2023 సీజన్ పంట నమోదుకి సంబంధించి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పంట నమోదు అప్లికేషన్‌లో ఈసారి కొత్తగా జియో కోఆర్డినేట్ ఇవ్వడం జరిగిందని ఏడిఎ అన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 44 డివిజన్ చెరువు సెంటర్ మణమ్మ బడ్డీ కొట్టు కొండ ప్రాంతంలో రూ. 20 లక్షల వ్యయంతో మెట్లు, డ్రైన్లు, రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందని 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చెప్పారు. శనివారం 157 వ సచివాలయం పరిధిలోనీ మణమ్మ బడ్డీ కొట్టు కొండపై భాగాన మెట్లు, డ్రైన్లు, రోడ్ల నిర్మాణ పనులను రత్నకుమారి ప్రారంభించారు.

ప్రజా ఉద్యమాలకు జీవితం అంకితం

నేడు విజయవాడలో ఆర్.కోటేశ్వరరావు సంస్మరణ సభ

సిపిఎం విజయవాడ నగర కమిటీ సభ్యులుగా, సిఐటియు నేతగా, ఎపిఎస్ ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసిన రాజమహేంద్రవరపు కోటేశ్వరరావు సంస్మరణ సభ ఆదివారం ఉదయం 10 గంటలకు విజయవాడ దుర్గాపురం రజక వీధిలో జరుగుతుంది. ఈ సభలో సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎంపి పి.మధు, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పాల్గొంటారు. అందరూ కామ్రేడ్ 'ఆర్‌కె'గా ఆప్యాయతతో పిలుచుకునే కోటేశ్వరరావు ప్రజా ఉద్యమాల్లో మమేకమయ్యారు. చిన్ననాటి నుండి కమ్యూనిస్టు భావాలతో ప్రస్థానం సాగించారు. 1949 జూలై 1న గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం పెరికలపూడిలో వెంకయ్య, వెంకమ్మ దంపతులకు ఆయన జన్మించారు. ఐటిఐ చదివిన ఆయన 1966లో ఎపిఎస్ ఆర్‌టిసి విజయవాడ మెయిన్‌డిపో వర్క్‌షాపులో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. 1970లో ఎపిఎస్ ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్)లో సభ్యుడిగా చేరిన కోటేశ్వరరావు ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యునిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శిగా పదేళ్లకుపైగా బాధ్యతలు నిర్వర్తించారు. ఫెడరేషన్‌లో చేరిన దగ్గర నుంచి 2007లో ఉద్యోగ విరమణ చేసే వరకు ఆర్‌టిసి యాజమాన్య ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలపైనా, సంస్థ పరిరక్షణకు జరిగిన అనేక ఉద్యమాలకు ప్రత్యక్షంగా నాయకత్వం వహించారు. ఆర్‌టిసి ఉద్యోగులను సంఘటితపరిచి పలు ఉద్యమాలు నిర్వహించారు. కార్మిక ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించినందున ఆర్‌టిసి యాజమాన్యం ఆయనను పలుసార్లు సస్పెండ్ చేయడంతోపాటు పలు చర్యలు తీసుకున్నా మొక్కవోని దీక్షతో ఉద్యమాలు సాగించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా కూడా పనిచేశారు. 1975 నుంచి సిపిఎం సభ్యులుగా, విజయవాడ నగర ఉమ్మడి కమిటీ సభ్యునిగా ఉన్నారు. ఆ తర్వాత సీనియర్ సభ్యునిగా కొనసాగారు. అటు ఫెడరేషన్లో, ఇటు పార్టీ ఉద్యమాల్లో కోటేశ్వరరావు చురుకైనా పాత్ర పోషించారు. సిఐటియు విజయవాడ నగర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. నగరపాలక సంస్థ ఎన్నికల్లో దుర్గాపురం నుండి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేశారు. దుర్గాపురం వాకర్స్ అసోసియేషన్లో కూడా చురుకైన పాత్ర నిర్వహించారు. నగరంలో గుర్తింపు పొందిన ప్రజా నేతగా ఉన్నారు. కుటుంబ సభ్యులనూ పార్టీ, ప్రజాసంఘాల్లో భాగస్వాములను చేశారు. తన జీవితాన్ని ప్రజా ఉద్యమాలకు అంకితం చేశారు. ఇటీవల పోలవరం నిర్వాసితుల సమస్యలపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు చేపట్టిన 'పోలవరం పోరుకేక మహా పాదయాత్ర' విజయవాడ వచ్చిన సందర్భంలోనూ పాదయాత్ర బృందానికి భోజన సౌకర్యాలు ఏర్పాటు చేయడంలోనూ కీలకంగా వ్యవహరించారు. దుర్గాపురం ఇళ్ల స్థలాల సమస్య, టిడిపి ప్రభుత్వ హయాంలో సాగిన విద్యుత్ ఉద్యమంలో కూడా చురుకైన పాత్ర పోషించిన ఆర్‌కె ఈనెల 13న గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు.

- డెస్క్

వైసిపి హయాంలోనే కాలనీల అభివృద్ధి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అరుణ్ కుమార్

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ పట్టణంలోని 17, 18 వార్డులలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష క్యాంపులో అర్హులకు సర్టిఫికెట్లను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ జగనన్న సురక్ష ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టణంలో డివిఆర్ కాలనీలు అభివద్ధి చేసిన ఘనత వైసీపీకే చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణలో యువకుడు మృతి

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణ శివారు ఒరిస్సా డాబా హొటల్‌లో శుక్రవారం రాత్రి మద్యం మత్తులో జరిగిన ఘర్షణలో ఒక యువకుడు హత్యకు గురయ్యాడు. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు. వివరాల ప్రకారం నారేబోయిన అశోక్ (34) పుట్టిన రోజు కావడంతో స్నేహితులకు పార్టీ ఇచ్చేందుకు దాబాకు వచ్చాడు. అదే సమయంలో అశోక్ మిత్రుడు పుల్లారావుకు కొడుకు పుట్టాడని పార్టీ ఇచ్చేందుకు వారు కూడా దాబాకు వచ్చారు. మద్యం మత్తులో గొడవపడి నారేబోయిన అశోక్ (34)పై నందిగామకు చెందిన వేమవరం రాజ్ కుమార్, అతని స్నేహితులు పాలా గణేష్, తొర్లికొండ సన్నిలు దాడి చేసి హత్య చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'రాజ్యాధికారమే లక్ష్యంగా కృషి'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఓటింగ్ శాతం ఎంత ఉందో అంతే రాజ్యాధికారం లక్ష్యంగా "మన రాజ్యం" పనిచేస్తుందని మన రాజ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు దాసరి చెన్న కేశవులు అన్నారు. శనివారం గాంధీనగర్‌లోని జింఖానా గ్రౌండ్ మైదానంలో డాక్టర్ దాసరి చెన్నకేశవులు ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాజ్యం అధికారంలోకి వస్తే సంపూర్ణంగా రాజ్యాంగ హక్కులను అమలు చేస్తామని అన్నారు. ఎంతవరకు చదువుకుంటే అంతవరకు ఉచిత విద్య, కార్పొరేటు వైద్యం ప్రతి ఒక్కరికి అందిస్తామని ఉపాధి కల్పన ఉంటుందని అన్నారు. మన దేశంలో పేదవాళ్లు పేదవాళ్ళగానే ఉన్నారని, ధనికులు ధనికులుగా ఉంటున్నారని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్లో రెండు కుటుంబాల అధికారం కోసం కొట్టుకుంటూ ఉంటే ఆ రెండు కులాలకు ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు పాతర వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మన రాజ్యం జాతీయ ఉపాధ్యక్షులు గర్నెపూడి బ్రహ్మయ్య, జాతీయ కార్యదర్శి లేగల సాయి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, జై ఆంధ్ర జై బాబు, డాక్టర్ విశ్వం మహిళా అధ్యక్షురాలు కష్ణ వేణి ప్రధాన కార్యదర్శి ఆకారపు లక్ష్మి, ఉత్తరాంధ్ర ఇంచార్జ్ మల్లారపు లావణ్య నాగమణి, వసంతరావు, తదితరులు పాల్గొన్నారు

వివేకా హత్యపై సరైన విచారణ

మాజీ ఎంఎల్‌సి బుద్దా వెంకన్న డిమాండ్

మాట్లాడుతున్న బుద్దా వెంకన్న

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మాజీ ఎంపీ వైఎస్.వివేకానంద రెడ్డి హత్యకు లోటస్‌పాండ్‌లోనే కుట్ర జరిగిందని తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆరోపించారు. శనివారం విజయవాడలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివేక హత్య కేసులో జగన్ సోదరి షర్మిల, వివేక కుమార్తె సునీత సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలాలు పరిశీలిస్తే హత్యలో కుట్ర బయటపడుతుందన్నారు. వివేకాను గొడ్డలితో నరికి చంపినట్లు స్పష్టంగా కనబడుతున్నా ,జగన్ సొంత ఛానల్లో వివేకా గుండెపోటుతో మరణించారని ప్రచారం చేయడం దారుణమని విమర్శించారు. సొంత బాబాయ్ చనిపోయాడని తెలిసిన జగన్ అక్కడికి వెళ్ళేందుకు కావాలని ఆలస్యం చేశారన్నారు. వివేకా హత్య కేసులో జగన్మోహన్ రెడ్డి, ఆయన వెనుక ఎవరున్నారు అనేది సీబీఐ పరిశోధించాలని అన్నారు. ఈ కేసులో షర్మిలకు ప్రాణహాని ఉందని బుద్దా వెంకన్న అనుమానం వ్యక్తం చేశారు. తక్షణమే షర్మిలకు వై కేటగిరి భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), నాయకులు కొట్టేటి హనుమంత రావు, పాల్గొన్నారు.

షేక్ రాజా ఆస్పత్రిలో పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : షేక్ రాజా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చాలని జనసేన విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ డిమాండ్ చేశారు. శనివారం జనసేన నాయకులతో కలిసి ఆ ఆసుపత్రిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ప్రతిరోజు 400 మంది ప్రజలు ఈ ఆసుపత్రికి వైద్య సేవలు కోసం వస్తారు కానీ కనీస సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయ కులు రెడ్డిపల్లి గంగాధర్, రెడ్డిపల్లి అనిత, మొబీనా, పిళ్లా రవి, రామిశెట్టి మురళి పాల్గొన్నారు.

ఆత్మహత్యల నివారణపై అవగాహన

ప్రజాశక్తి -నందిగామ : పట్టణంలోని శ్రీకరం ఫంక్షన్ హాల్‌లో విద్యార్థుల ఆత్మహత్యలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్పందన ఈద ఇంటర్నేషనల్ ఫౌండేషన్, ముస్లిం చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణకై ఈ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత మానసిక దఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు జన్మదినం సందర్భంగా ముస్లిం చైతన్య వేదిక ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కేక్ కట్ చేసి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ ప్రొఫెసర్ సదర్ , జ్యోతిర్మయి , ఏసీబీ జనార్దన్ నాయుడు, కమిషనర్ జయరాం, సిఐ, ఎస్ఐలు, ఆరవ వార్డు కౌన్సిలర్ షేక్ యాకుబ్ అలీ (కట్టప్ప) తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న వేదాంతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను అయోధ్య, ఉత్తర ప్రదేశ్‌లోని రామ జన్మ భూమి న్యాస్ పీఠం నుండి హెచ్.హెచ్. శ్రీరామ్ విలాస్ వేదాంతి శనివారం శ్రీ అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అధికారులు, వైదిక సిబ్బంది శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం వీరికి అందజేశారు.

భూ పోరాటాలకు స్ఫూర్తి మురాల రాజేష్

● నేడు గుడివాడలో సంస్మరణ సభ

పేద ప్రజల గుండె చప్పుడు అమరజీవి కామ్రేడ్ మురాల రాజేష్. అణగారిన సామాజిక తరగతుల నిరుపేదల సమస్యలపై అలుపెరగని పోరా టాలు నడిపి నేత ఆయన. నేటితరం ఉద్యమకారులకు ఆదర్శనేతగా ఉన్నారు. సిపిఎం కృష్ణాజిల్లా కార్య దర్శివర్గ సభ్యులుగా, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శిగా పని చేసిన ఆయన మండవల్లి మండలం ఉనికిలి గ్రామంలో మురాల భిక్షం, మరియమ్మ. దంపతులకు జన్మిం చారు. పేద దళిత కుటుంబంలో పుట్టి అతి చిన్న వయసులోనే గ్రామంలోని అగ్రకుల పెత్తందారులకు వ్యతిరేకంగా పోరుబాట పట్టారు. అనేక భూ పోరాటాలకు నేతృత్వం వహించిన రాజేష్ ఉద్యమ ప్రస్థానం 2012లో పెత్తందారుల ఆక్రమణలో ఉన్న చెరువు భూముల సమస్యపై జరిగిన పోరాటంతో ప్రారంభమైంది. పార్టీ కోసం పనిచేస్తూ పేదల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తూ నేడు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం కౌన్సిల్ సభ్యులుగా ఎదిగారు. నందివాడ, గుడివాడ, ముదినేపల్లి, మోపిదేవి, చల్లపల్లి, పామర్రు మండలాల్లో జరిగిన భూ పోరాటాలకు నేతృత్వం వహించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా గుడివాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండవల్లి మండలం ఇలపర్రు, నందివాడ ఆయనంపూడి తదితర గ్రామాల్లో పెత్తందారుల ఆక్రమణలో ఉన్న చెరువు భూముల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న శ్రామికుల సమస్యలపైనా ఆయన ఉద్యమాలు నడిపారు. పేదలకు అండగా భూ పోరాటాలను నిర్వహించి పెత్తందారుల గుండెల్లో నిదురించారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని 40 కేంద్రాల్లో 50 వేల ఎకరాలలో భూ పోరాటం సాగించారు. గుడివాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండవల్లి మండలం ఇలపర్రు, నందివాడ ఐనంపూడి గ్రామాల్లో పెత్తందారులు, భూస్వాములకు కంటిలో నలుసుగా మారారు. మొక్కవోని ధైర్యంతో సాగించిన పోరాటాలతో భయపడిన పెత్తందారులు ఆయనపై అనేక కేసులు పెట్టి జైళ్లకు పంపారు అయినా ఆయన భయపడలేదు. పేదలకు అండగా భూ పోరాటాలను మరింత ఉధృతం చేసి పెత్తందారుల గుండెల్లో నిదురించారు.

ఉధృతంగా సాగిన ఇలపర్రు భూ పోరాటం

మురాల రాజేష్ చేపట్టిన ఉద్య మాల్లో నందివాడ మండలం లోని ఇలపర్రు గ్రామంలో జరిగిన భూ పోరాటం స్ఫూర్తిదాయకం. ఈ గ్రామంలో భూస్వాముల ఆధీనంలో ఉన్న సుమారు 165 ఎకరాలకు సంబంధించి సుమారు 100 దళిత కుటుంబాల వారు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన అనేక పోరాటాలు చేశారు. 1920లో ప్రభుత్వం ఫీల్డ్ లేబర్ సొసైటీ కింద ఈ భూములను పేదలకు పంపిణీ చేసింది. వ్యవసాయ భూమిగా ఉన్న దీనిని 1980 వరకూ లబ్ధిదారులైన దళితులు సాగు చేసుకున్నారు. సాగు నిమిత్తం బ్యాంకు రుణాలు తీసుకున్నారు. తమ భూముల్లో మోటార్లు కూడా వేసుకున్నారు. అయితే 1990 నుండి క్రమంగా నందివాడ మం డలం మొ త్తం ఆక్వా సాగు విస్తరించింది. దీంతో దళితుల భూములను అక్రమంగా భూస్వాములు ఆక్రమించారు. లీజు ఇస్తామని చెప్పి ఆ భూములను చేపల చెరువులుగా మార్చి వేశారు. ఈనేపథ్యంలో తమ భూములను కోల్పోయిన బాధిత దళిత కుటుంబాల వారు వ్యవసాయ కార్మిక సంఘాన్ని, సిపిఎంను ఆశ్రయించారు. 9/70 యాక్ట్ కింద ఆ భూములను దళితులకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం నేత మురాల రాజేష్ తదితర నేతల నేతృత్వంలో ఉధృతంగా పోరాటాలు నిర్వహించారు. అనేక సార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. నందివాడ తహశీల్దార్ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 40 రోజులపాటు నిరాహార దీక్షలు చేశారు. ఇంకా అనేక రూపాల్లో పోరాటాన్ని ఉధృతం చేశారు. దీంతో ఈ ఉద్యమం రాష్ట్రస్థాయిలో మారుమోగింది. దీంతో ఎట్టకేలకు సుమారు 36 ఎకరాల భూమిలో దళితులు సాగుకు ఉపక్రమించగలిగారు. మరో 70 ఎకరాలు ఎవరికీ చెందకుండా అధికారులు ఉంచారు. ఇంకా సుమారు 65 ఎకరాలకు సంబంధించి ఉద్యమం సాగుతోంది. వ్యవసాయ కార్మిక సంఘం నేతగా ఉండి ఈ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన మురాల రాజేష్ అందరికీ స్ఫూర్తిదాయకం. అతి చిన్న వయసులోనే అనారోగ్యంతో అసువులు బాసిన ఆ మట్టిలోని మాణిక్యం చేపట్టిన ఉద్యమాలు కష్ణాజిల్లాలో వ్యవసాయ కార్మిక ఉద్యమాలకు, కష్టజీవుల పోరాటాలకు స్ఫూర్తిగా నిలుస్తాయనడంలో సందేహం లేదు.

- డెస్క్

నేడు గుడివాడలో సంస్మరణ సభ

మురాల రాజేష్ సంస్మరణ సభ ఆదివారం సాయంత్రం 3 గంటలకు గుడివాడ మున్సిపల్ కార్యాలయం వద్ద జరుగుతుంది. సిపిఎం గుడివాడ పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి అధ్యక్షతన జరిగే ఈసభలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, వ్యవసాయ కార్మిక సంఘం కష్ణా జిల్లా ఉపాధ్యక్షులు కె.మేరియమ్మ, సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు శీలం ప్రకాశరావు పాల్గొంటారు.

ఘనంగా రమేష్‌బాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు జన్మదిన వేడుకలు అవనిగడ్డలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ వారు ఏర్పాటు చేసిన భారీ కేకును రమేష్ బాబు శనివారం ఉదయం పార్టీ కార్యాలయం వద్ద కష్ణ ఎన్టీఆర్ గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు తో కలసి కేక్ కట్ చేయగా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమాను లు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా శనివారం ఉదయం నుండి నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు రమేష్ బాబు ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ఆయన సన్మానాలను శాలువాలను తిరస్కరించడంతో అభిమానులు అందజేసిన నోట్ పుస్తకాలను పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పళ్ళు రొట్టెలు అందజేశారు. దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, కొడాలి మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గోరుముచ్చు ఉమా, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, స్టేట్ ఔట్సోర్సింగ్ డైరెక్టర్ మద్ది చిన్న, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు పరిసే మాధవరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని పురిటిగడ్డ, నడకుదురు, పాగోలు, వక్కలగడ్డ,లక్ష్మీపురం, కొత్త మాజేరు సర్పంచులు గొరిపర్తి సురేష్ బాబు, మాతంగి రమ్య, తోట శ్రీనివాసరావు, వల్లూరి ఉమా, కొల్లూరి వెంకటేశ్వరరావు, కల్లేపల్లి లక్ష్మీ నాంచారమ్మ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు నాయకత్వంలో నియోజకవర్గం నాలుగేళ్ళలో విస్తత అభివద్ధి సాధించిందని వైసీపీ రాష్ట్ర నాయకులు కడవకొల్లు నరసింహారావు అన్నారు.

పాఠశాలకు ఆట పరికరాలు అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం సూరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాతల సహకారంతో ఆట వస్తువులను సమకూర్చారు. శనివారం చుక్కపల్లి చారిటబుల్ ట్రస్ట్ వారు రూ.25000 ల విలువైన ఆటవస్తువులను వ్యాయామ ఉపాధ్యాయుని శాంతి కిరణ్‌కు అందజేశారు. ఈ పాఠశాల సిబ్బంది, చుక్కపల్లి సుధకు కతజ్ఞతలు తెలియజేశారు.

కృష్ణా వర్సిటీలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : కృష్ణా యూనివర్సిటీ ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో మణిపాల్ హాస్పిటల్ సహకారంతో యూనివర్సిటీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు శనివారం ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంను యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి. జ్ఞాన మణి ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిభిరాన్ని సుమారు రెండు వందల మందికి పైగా అధ్యాపక, అధ్యాపాకేతర సిబ్బంది వినియోగించుకున్నారని ఎన్‌సీసీ విభాగపు అధికారి డాక్టర్ డి. రామశేఖర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై. కె. సుందర కష్ణ, యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం నెల్లూరు జిల్లా వెంకటగిరిలో జరిగిన బహిరంగ సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు ఖండించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి ముఖ్యమంత్రి హోదాలో ఉండి పవన్ కళ్యాణ్ ను దత్తపుత్రుడు, ప్యాకేజీ స్టార్, చంద్రబాబు కింద వాలంటరీగా పనిచేస్తున్నాడని సభలో అలా మాట్లాడడం బాధాకరమన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచారని, కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని, ఇది మీ అసమర్ధ పాలనకు నిదర్శనవని అన్నారు.

పెట్రోల్ బంకు ప్రారంభం

ప్రజాశక్తి-బంటుమిల్లి : అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగులు, కార్మికులకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తగిన గౌరవం కల్పించారని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. బంటుమిల్లి బస్ స్టేషన్ పక్కనే గల సువిశాలమైన ప్రాంతంలో ఏపీఎస్ఆర్టీసీ వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన హిందుస్థాన్ పెట్రోలియం లిమిటెడ్ వారి పెట్రోల్ డీజిల్ బంకును శనివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్టీసీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ డీజిల్ బంకు ఆర్టీసీ సంస్థ మనుగడకు ఎంతో తోడ్పాటును అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జోన్-2 కె గోపినాథ్ రెడ్డి, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ చీఫ్ రీజినల్ ఆఫీసర్ ఆదిత్య ఆనంద్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రెబ్బా అంబేద్కర్ పాల్గొన్నారు.

సాగునీరు సజావుగా ప్రవహించేలా చర్యలు

● కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి - మొవ్వ : జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా డ్రైనేజీ కాలువల్లో పూడికలు, గుర్రపు డెక్కలు పూర్తిగా తొలగించి నీరు సజావుగా పారేందుకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ మొవ్వ మండలం పెదరాయుడు తోట కోళ్ల పాలెం, గూడూరు మండలం రామన్నపేట గ్రామాల పరిధిలోని ఉప్పైకోడు మీడియం డ్రైనేజీ కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు గ్రామ రైతులతో కలసి మాట్లాడుతూ డ్రైనేజీ కాలువ తూడుతో నిండిపోయిందని కాలువకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలు వాలుపడి, తుంటికాడ, గుర్రపు డెక్కల తో నీరు సజావుగా పారడం లేదని అడ్డంకులని తొలగించేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు. దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ కాలువలో పూడికతీత వెంటనే చేపట్టాలని, చెట్ల కొమ్మలను గుర్రపు డెక్కలను తొలగించి నీరు సజావుగా ప్రవహించేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలో నీటిపారుదల, డ్రైనేజీ కాలువలకు సంబంధించి ఇదివరకే పనులు పొందిన కాంట్రాక్టర్లు తక్షణమే వారి పనులు మొదలు పెట్టాలని ఆదేశించామన్నారు. గతంలో సాధారణంగా అప్పగించిన పనులు సంవత్సరమంతా చేసేవారని ఇకపై అలా కాకుండా ప్రతి 15 రోజులకు ఎంత పని చేయాలని నిర్దేశిస్తూ కొంత లక్ష్యాన్ని కేటాయించామని దాన్ని ఆ విధంగా చేస్తున్నది లేనిది పర్యవేక్షించడం జరుగుతుం దన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా నీటిపారుదల డ్రైనేజీ శాఖల ఈ.ఈ. విజయలక్ష్మి, ఎంపీడీవో సుధా ప్రవీణ్, సర్పంచ్ తాత స్వప్న, ఖాజా ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రతిభ ఉన్న విద్యార్థులకు ఐఎఎస్‌లో ఉచిత శిక్షణ

- 30న శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమీ స్కాలర్‌షిప్ పరీక్ష

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

ప్రతిభ గల విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా ఐఎఎస్‌లో శిక్షణ అందించేందుకుగాను ఈనెల 30వ తేదీన శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమి ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్ పరీ క్షను నిర్వహిం చనున్నట్లు అకాడమి మేనేజింగ్ డైరెక్టర్ శరత్ చంద్ర తెలిపారు. నగరంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ కార్యాలయంలో స్కాలర్‌షిప్ పరీక్షకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ డిల్లీరావు శనివారం ఉదయం ఆవిష్కరించారు. అనంతరం శరత్ చంద్ర అకాడమి మేనేజింగ్ డైరెక్టర్ శరత్ చంద్ర



మాట్లాడుతూ బెంజిసర్కిల్ వద్ద గల శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమి కార్యాలయం నందు 30వ తేదీన ఉదయం పరీక్ష ఉంటుందని తెలిపారు. పరీక్షలో ప్రతిభ కనపరచిన వారిని ఎంపికచేసి ఉచితంగా ఐఎఎస్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటిలో 50 శాతం మహిళలకు ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఐఎఎస్‌లో శిక్షణ తీసుకుని ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తే తప్పకుండా ప్రతి ఒక్కరూ విజయం సాధిస్తారన్నారు. ఐఎఎస్‌లో విజయం సాధించాలని ప్రతి ఒక్కరికీ కోరిక ఉంటుందని అన్నారు. అయితే ప్రతిరోజూ చదవడంతో పాటు జనరల్ నాలెడ్జి ఎప్పటికపుడు తెలుసుకోవడం వలన మంచి స్కోర్ సాధించచవచ్చని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వారిని గుర్తించి వారికి ఉచితంగా శిక్షణ అందించి మంచి ఐఎఎస్‌లుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో స్కాలర్‌షిప్ టెస్టును నిర్వహిస్తున్నారని ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈపరీక్షను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కాలర్‌షిప్ పరీక్ష డిగ్రీతో పాటు ఐఎఎస్‌లో కోచింగ్ తీసుకోవాలనుకునేవారు కూడా రాయవచ్చని తెలిపారు. గ్రాడ్యుకేషన్/ పూర్తయిన ప్రతి ఒక్కరూ హాజరుకావచ్చని, ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు సోషల్ స్టడీస్ సిలబస్ నుండి ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. వివరాలకు బెంజిసర్కిల్ వద్ద గల శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమి నందు హాజరుకావచ్చని తెలిపారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే

ఉద్యమం ఉధృతం

యూనియన్ నేత కె.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - విజయవాడ : న్యాయమైన మునిసిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో పాటు మునిసిపల్ ఆప్కాస్ సిబ్బంది నందరినీ పర్మినెంట్ చేసి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, లేనట్లయితే రాష్ట్ర ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు మునిసిపల్ కార్మికులు సిద్ధమని ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేయాలని, క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 ఇవ్వాలని తదితర డిమాండ్స్ పరిష్కారం కోరుతూ విజయవాడ ధర్నా చౌక్‌లో మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో మునిసిపల్ కార్మికులు శనివారం రిలే దీక్షలు నిర్వహించారు. మునిసిపల్ కార్పొరేషన్ వెహికల్ డిపో కార్మికులు, హెల్త్ వర్కర్లు, వాటర్ అండ్ డ్రైనేజి, పార్కు సెక్షన్ వర్కర్లు 60 మంది రిలే దీక్ష చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం జరిగింది. కార్మికుల సమస్యలపై సోమవారం జరిగే స్పందనలో జిల్లా కలెక్టర్‌కు, నగరపాలక సంస్థ కమిషనర్‌కు వినతిపత్రం అందజేయాలని నాయకులు నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మునిసిపల్ కార్మికుల సమస్యలపై ఈ నెల 27న మునిసిపల్ కార్యాలయాలు ముట్టడి, వచ్చే నెల 7న ఛలో కలెక్టరేట్లు, 17న ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సిఐటియు రాష్ట్ర నాయకులు చిగురుపాటి బాబూరావు, యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ కార్మికులకు మద్దతుగా మాట్లాడారు. ముందుగా నాయకులు

కార్మికుల మెడలో ఎర్రరిబ్బన్లు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మునిసిపల్ కార్మికుల దీక్షలకు సిపిఎం ఫ్లోర్‌లీడర్, పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ ఎ కమల, సిఐటియు పశ్చిమ సిటీ అధ్యక్షులు ఇవి నారాయణ మద్దతునిచ్చి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఎం డేవిడ్, నాయకులు గార్లపాటి లక్ష్మి, జి తిరుపతమ్మ, వి సాంబులు, ఎస్ దాస్, స్టీఫెన్ బాబు, కె హరిబాబు, ఎన్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సైనిక సంక్షేమ నిధికి ఉపాధి హామీ ఉద్యోగుల సహకారం మరువలేనిది : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ

దేశం కోసం సేవలు అందింస్తూ విధి నిర్వహణలో అలుపెరగని పోరాటం చేస్తున్న అమర వీరులైన సైనిక కుటుంబాల సంక్షేమ నిధికి ఉపాధి హామీ ఉద్యోగులు విరాళాలు అందించడం అభినందనీయమని కలెక్టర్ డిల్లీరావు అన్నారు. నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం జిల్లాకు చెందిన ఉపాధి హామి ఉద్యోగులు అందించిన విరాళాల చెక్‌ను డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జె. సునీత, జిల్లా సైనిక సంక్షేమ అధికారి లెఫ్టనెంట్ కమాండర్ డా. కె. కళ్యాణ వీణకు జిల్లా కలెక్టర్ డిల్లీరావు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడారు.

చట్టం పట్ల మహిళలకు అవగాహన పెంచాలి : హైకోర్టు న్యాయవాది

ప్రజాశక్తి - విజయవాడ : చట్టం పట్ల మహిళలకు అవగాహన పెంచాలని హైకోర్టు న్యాయవాది మాగంటి అనూరాధ అన్నారు. లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలని కోరుతూ విజయవాడలోని మాకినేని బసవపు పున్నయ్య విజ్ఞాన కేంద్రం, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సదస్సు జరిగింది. ఈ సదస్సులో అనురాధ మాట్లాడుతూ చట్టం మహిళలకు

ఏ రూపంలో ఉపయోగపడుతుందో వివరించారు. ఎంబివికె సభ్యులు కాట్రగడ్డ స్వరూపరాణి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ ప్రెసిడెంట్ హరితా చౌదరి, సెక్రటరీ సరస్వతి, జనశిక్షణ సంస్థాన్ డైరక్టర్ ఎ పూర్ణిమ, ఎంబివికె బాధ్యులు పిన్నమనేని విజయ పాల్గొన్నారు.

వైసిపి నేతల అండతో రెచ్చిపోతున్న భూకబ్జాదారులు

(మొదటి పేజీ తరువాయి)

వెళ్ళబోసుకున్నారు. కబ్జాల పేరుతో ఏనాడో కొనుగోలు చేసుకున్న, రిజిస్ట్రేషన్లు జరిగిన ప్లాట్లలలో ఇళ్ల నిర్మాణాలు చేసుకోకుండా అధికారులు అడ్డుకుంటున్నారని బాదితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలతో భూములు కొనుగోలు చేసుకున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలను ఇబ్బందుల పాలు చేయటం తగదని బాధితులు వాపోయారు. దీంతో కబ్జాకు గురైన భూముల వద్ద బాధితులతో కలిసి సిపిఎం నేతలు ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా బాబూరావు మాట్లాడుతూ సామాన్యులను మోసగించి కబ్జాకోర్లు, వైసీపీ నేతలు వందల కోట్లు దిగమింగుతున్నారని విమర్శించారు. ఇందుకు సెంట్రల్ ఎంఎల్ఎ మల్లాది విష్ణు, వైసీపీ ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి స్పందించి విచారణ జరిపించాలని కోరారు. బాధ్యులను శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజల అండతో ప్రభుత్వ భూముల పరిరక్షణకు పూనుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బుడమేరు పరివాహక ప్రాంతం, ఇరిగేషన్, నగరపాలక సంస్థ, ఇతర ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరారు. రక్షణ గోడలు నిర్మించాలని, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈభూములను పార్కులు, ఆట స్థలాలు, కళ్యాణ మండపాలు ఇతర ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలన్నారు. ఇప్పటికే భూములు కొనుగోలు చేసి మోసపోయిన వారికి ప్రభుత్వం తగు న్యాయం చేయాలన్నారు. దశాబ్దాల నుండి ప్రభుత్వ భూములలో నివసిస్తున్న వారికి పట్టాలు ఇచ్చి రక్షణ కల్పించాలి, ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి రమణరావు, నాయకులు కె.దుర్గారావు, సిహెచ్ శ్రీనివాస్, ఎస్.కె . పీర్ సాహెబ్, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన భూముల వద్ద ఆందోళన నిర్వహిస్తున్న సిపిఎం నేతలు

CHANGE OF NAME

I, **PABBISETTI SREENIVASA RAO (Old Name),** Resident of D.No. 3-1-240/20B, Midhula Nagar, Church Road, Canara Bank Colony, Vidyadharapuram, Vijayawada-520012. My Name has been changed to **PABBISETTY SRINIVASA RAO (New Name).** Hereafter my name is known as **PABBISETTY SRINIVASA RAO.**

ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది

నా పేరు నాగళ్ల విజయలక్ష్మి మా గ్రామం నరసింహాపురం కోడూరు మండలం. 2023 జూలై 17వ తేదీన నరసింహపురం గ్రామం నుంచి ఆటోలో నా ఒరిజినల్ పాస్ పోర్ట్ జిరాక్స్ నిమిత్తం తీసుకొస్తుండగా మార్గమధ్యలో పోయినది. పాస్ పోర్ట్ నెంబర్ **K7648319** దొరికిన వారు స్థానిక పోలీస్ స్టేషన్లో కానీ నా ఫోన్ నెంబర్ 7997458192 కు కానీ సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుచున్నాను.

ఇట్లు,
నాగళ్ళ విజయలక్ష్మి,
కోడూరు మండలం.
సెల్ : **7997458192**

దొప్పలపూడి తనుజ్‌కుమార్, తండ్రి : దొప్పలపూడి మురళీకృష్ణ, కపిలేశ్వరపురం గ్రామం, పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా అను నా యొక్క పాస్‌పోర్టు పోయినది. పాస్‌పోర్టు నెం : **N4977949** ది.15-7-2023న కపిలేశ్వరపురం నుండి వీరంకిలాకు వస్తుండగా మార్గమధ్యంలో ఎక్కడో జారిపడిపోయినది. ఎంత వెదికినను కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

ఇట్లు
దొప్పలపూడి తనుజ్‌కుమార్,
తండ్రి : దొప్పలపూడి మురళీకృష్ణ,
కపిలేశ్వరపురం గ్రామం, పమిడిముక్కల మండలం,
కృష్ణాజిల్లా. సెల్ : 9705702777

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు :: విజయవాడ

E.P. No.87/2017

బిట్వీన్:
కొల్లి రామకృష్ణ చౌదరి ... డిహెచ్ఆర్ /DHR
మరియు
బత్తుల సత్యనారాయణ మరియు 3 ఇతరులు
... జెడిఆర్ / JDR's

పై నెంబరు E.P.లో JDR's తాలూకు E.P Schedule దాఖలా స్థిరాస్తిని Attachment before Judgement అయిన సదరు దావా బాకీ క్రింద జప్తు కాబడి, ఈ దిగువ తెలుపబడిన స్థిరాస్తిని JDR's ది. Primary Agriculture Co-operative Societies (PACS) వారికి JDR's Mortgage చేసి ఉన్నందున సదరు Mortgageకి లోబడి ఈ స్థిరాస్తిని ది.11-08-2023 తేదీ ఉదయం గం.10.30 ని.ల నుండి పై కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం చేయబడును. కావున ఆసక్తి గల పాటదారులు వేలంపాటలో పాల్గొని పాడుకొనవచ్చును. కావున యావన్మందికి తెలియచేయడమైనది.

Schedule : A land situated at Elaprolu village of Ibrahimpatnam of Krishna (NTR) District, with survey No. 244/2B, with extent of Ac.1.68 cents in record of SRO. Ibrahim patnam, NTR District is as follows. **Boundaries: East:** Bathula Mohanrao, **West:** Battula Sambasiva Rao, **South:** Maddi patla Chittibabu, **North:** Miryala Adam.

Total extent of Act 1.68 cents
DHR Value : 20,00,000
Amin Value : 60,00,000/-
Market Value : 19,30,000/-

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ///

వేలం తేది. **11-08-2023**

K.S.N. VARA PRASAD, Advocate
Vijayawada, Cell: 7989574487

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT GUDIWADA
I.A. No. 160/2023 O.S.No.364/2015

Between:
1.Yalamanchili Usha Rani
2.Yalamanchili Vibhavendra Chowdary (No.2 being rep.by his GPA Holder Yalamanchili Usha Rani)
...Petitioners / Plaintiffs
And
1.Yalamanchili Gopal Krishna(Died)
2.Yalamanchili Sita Ratnamani
3.Yalamanchili Satya Sree
4.Yalamanchili Ramya Sree
...Respondents / Defendants
Respondent Nos.5 to 7
5. Yalamanchili Swarna Kumari, W/o Late Yalamanchili Gopala Krishna, 1st Lane, Kurumaddali Village, Pamarru Mandal, Krishna District, Andhra Pradesh.
6.Dasari Sri Devi, W/o.Vijayakanth D/o.Yalamanchili Gopal Krishna, 1st Lane, Kurumaddali Village, Pamarru Mandal, Krishna District, Andhra Pradesh.
7.Valluri Sri Gowri, W/o.Yugandhar, D/o.Yalamanchili Gopal Krishna, 1st Lane, Kurumaddali Village, Pamarru Mandal, Krishna District, Andhra Pradesh.

The above IA Petition stands posted for appearance of Respondents Nos. 5,6 & 7 and same is posted on 18-08-2023 if the Respondents Nos 5,6 & 7 have any objection they should appear before the above said court or 18-08-2023 at 10-30 A.M. Failing which Hon□ble court will be passed exparty orders against the respondents 5,6 & 7.

(BY COURT ORDER)

Vijayawada
Date:17-07-2023

PENUMALA RAMBABU,
RAVURI RAVIKUMAR
Advocates,
D.No.23-39-42A, Laxmi Nagar,
Satyanarayana Puram,
Vijayawada-520001,
Cell:9248529999/9440532654.

IN THE COURT OF THE II ADDL., SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA.
E.A.NO. 81 / 2022 IN E.P.NO. 47/2020 IN O.S.NO.813/2017

Between :
1. Garapati Narasimha Rao (Died)
Rep., by his Legal Representatives Smt Garapati Lakshmi and two others.
.... Petitioners / D.Hrs
And
Smt. Marupudi Annapurna Devi
□ Respondent / J.Dr.

To:
Smt. Marupudi Annapurna Devi wife of Late.Sitharamanjaneya Vara Prasad, Hindu, aged about 60 years, Income from Properties, Resident of Flat No.320, Anjaneya Apartments, Guntupalli Village post, Ibrahimpatnam Mandal, Krishna Dist., **(Respondent / J.Dr.)**

NOTICE

Please take notice that you are aware of the fact that the deceased D.Hr has obtained the money decree against you on contest. For realization of the decretal amount the has preferred the above sale E.P due to his sudden demise his Legal Representatives have filed the above application seeking for to implead them as L.Rs of the deceased D.Hr in the main E.P The Hon□ble Court has sent notices number of times to you , but you did not receive the notice . Hence as per orders of the Hon □ble court notice is send to you through this paper Publication . Hence you are here by directed to appear before the Hon□ble Court on 04-08-2023 (Friday) without fail, else the matter will be decised at your absence as per law.

// By Order //

Date of Hearing :
04-08-2023 at 10-30 A.M
Vijayawada,
Dt:22-7-2023

By:
Ch.Subba Rao.,
Advocate,
Ajit Singh Nagar,Vijayawada-15
(Advocate for D.Hr)
98482 77646.

మాట్లాడుతున్న ధనశ్రీ

31న కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- ఉంగుటూరు (గన్నవరం) : ఉంగుటూరు మండలం సిఐటి యు ఆఫీసులో మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులు, స్కూలు ఆయాలతో విస్తృత సమావేశం శనివారం జరి గింది. శ్రామిక్ మహిళా జిల్లా కన్వీనర్ ధనశ్రీ మాట్లాడుతూ ఈనెల 31వ తేదీన కలెక్టర్ ఆఫీస్ ముందు కార్మికుల ధర్నా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. మెనూ మార్పుతో పాటు బడ్జెట్ పెంచని కారణంగా వంట ఏజెన్సీ మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు లక్ష్మి. కార్యదర్శి కోటేశ్వరి. వెంకటరమణ. అన్నపూర్ణ నాగలక్ష్మి, స్కూలు ఆయాలు మరియమ్మ నూర్జహాన్ సిఐటయు మండల అధ్యక్షుడు మాతంగి సంతోష్ కుమార్, సిఐటియు ప్రధాన కార్యదర్శి రామరాజు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమం మాతోనే సాధ్యం : టిడిపి

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : వైసీపీ పాలనలో గాడి తప్పిన రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిపి, అన్నీ వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానివ్వటం టిడిపి తోనే సాధ్యమని మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు. స్థానిక నియోజవర్గ పార్టీ కార్యాల యంలో నిర్వహించిన మహాశక్తి సన్నాహక సమావేశం లో బాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ మహాశక్తి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి మహిళలను చైతన్య వంతులు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ,రూరల్ అధ్యక్షులు ఇలియాస్ పాషా, కుంచె నాని, నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు లంకిశెట్టి నీరజ, ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, టౌన్ అధ్యక్షురాలు వసంత, కార్పోరేటర్ అనిత, పార్లమెంట్ నాయకురాలు కరేడ్ల సుశీల, వాణి, శ్రీదేవి, పద్మావతి, లతీఫ్ఉన్నిస, ముంతాజ్, జిజ్జవరపు లక్ష్మి, నాగమ్మ, సుమలత, గోవర్ధ నమ్మలు పాల్గొన్నారు.

చినగొన్నూరులో టిడిపి మహాశక్తి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని చినగొన్నూరు గ్రామంలో శనివారం టిడిపి మేనిఫెస్టో మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత, రాష్ట్ర కార్యదర్శి సాయన పుష్పావతి , కష్ణాజిల్లా అంగన్వాడి డ్వాక్రా అధ్యక్షురాలు వదిలి రెడ్డి , తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూర్ సాయి కళ్యాణ్ , గుడివాడ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ధూమ పద్మ గుడివాడ నియోజకవర్గ అంగ న్వాడి డ్వాక్రా మహిళా అధ్యక్షురాలు పట్టణ తెలుగు మహి ళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి పాల్గొన్నారు.

ఇళ్లు తొలగించే ప్రయత్నాలు మానుకోవాలి

పెనమలూరు : డ్రైనేజీ తూములు వేసేందుకు తాడిగడపలో 30 ఏళ్లుగా నివాసం ఉంటున్న నిర్మలా కాలనీ ఇళ్ల తొలగించే ప్రయత్నాలను మానుకోవాలని సిపిఎం తాడిగడప మునిసిపల్‌కమిటీ నాయకులు షేక్ ఖాసీం, షేక్ మస్తాన్, ఎస్‌కె బాబులు అన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు ఆందోళన నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ కలుగజేసుకొని న్యాయం

చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-చల్లపల్లి : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విజయవాడ రోడ్డు, విజయ పబ్లిక్ స్కూల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉదయం 4:00 గంటల నుండి 11 గంటల వరకు రెగ్యులర్వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, మూర్ఛ, పక్షవాతం వ్యాధులకు చికిత్స అందిస్తారన్నారు. వివరములకు 9397032680, 7780675487 నంబర్లలో సంప్రదించాలన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ప్రస్తుత వర్షాకాలంలో సోకే వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి అప్రమత్తతో ఉండాలని మలేరియా సబ్యూనిట్ అధికారి సర్వారాయుడు అన్నారు. సీజనల్ వ్యాధులు, తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణోపాయాలు పై ఉయ్యూరు నగరపంచాయతీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత, పాటించవలసిన జాగ్రత్తలపై శానిటేషన్, ఆరోగ్య, హెల్త్ సెక్రటరీలకు పలుసూచనలు చేశారు. దోమల నివారణకు చేపట్టివలసిన చర్యలు చైర్మన్ సత్యనారాయణ, కమిషనర్ వెంకటేశ్వరరావు తెలియజేశారు.

మణిపూర్ ఘటన దేశానికి అవమానం

- సిపిఎం, ఎస్ఎస్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో నిరసనలు

గుడివాడలో...

మచిలీపట్నంలో..

ప్రజాశక్తి...గన్నవరం : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), ఐద్వా, ప్రజా సంఘాలు గన్నవరం మండల కమిటీ ఆధ్వర్యంలో మణిపూర్ లో జరిగిన ఘటనకు నిరసనగా గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్లో విద్యార్థినీలతో నిరసన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా మణిపూర్ లో జరుగుతున్నటువంటి హింస ఈనాడు దేశం మొత్తం సిగ్గుతో తలదించుకునే పరిస్థితికి దిగజారిందని ఈ పరిస్థితికి పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వాన్నిదేనని మండిపడ్డారు. రెండు తెగల మధ్య జరుగుతున్న హింసకాండపై ఏమాత్రం స్పందించని అసమర్థత ప్రధానమంత్రి ఈ దేశానికి ఉండడం బాధాకరమని, ఈ ఘటనపై పార్లమెంటులో చర్చకు పెట్టక పోవడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహిళా భద్రతకు ఇస్తున్నటువంటి ప్రాధాన్యత ఇదేనా అని ప్రశ్నించారు. ఐద్వా జిల్లా నాయకురాలు మల్లంపల్లి జయమ్మ మాట్లాడుతూ 2002 గుజరాత్ రాష్ట్రంలో బిల్కీస్ భాను హత్య కేసులో నిందితులను ఈరోజు స్వేచ్ఛగా వదిలేయడమే మణిపూర్ ఘటనకు ఉసిగొలిపిందని, ఇటువంటి ఘటనలు పునరావతం కాకుండా ఉండాలంటే తక్షణమే నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రజా సంఘ నాయకులు ఆంజనేయులు వెంకటేశ్వరరావు ఐద్వా మరియమ్మ రాణి జయమ్మ సల్మా స్వరూప మరియమ్మ శోభారాణి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** మణిపూర్లో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)మచిలీపట్నం నగర కార్యదర్శి కొడాలి సుజాత కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మణిపూర్ లో మానవీయమైన సంఘటన, సభ్య సమాజం తలదించుకునే విధంగా జరిగిన దారుణాన్ని ఖండిస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, ఎస్ఎఫ్ఐ సంఘాల మచిలీపట్నం కమిటీల ఆధ్వర్యంలో శనివారం స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించటం దారుణమని ఈ దారుణానికి వడిగట్టిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి.కీర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా లో ఐద్వా మహిళా సంఘం కమిటీ సభ్యురాలు బూర.భవాని, చీకటి సుజాత, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్, పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కొడాలి శర్మ, సిఐటియు జిల్లా కోశాధికారి బూర. సుబ్రహ్మణ్యం, మచిలీపట్నం మండల సిఐటియు కార్యదర్శి సిహెచ్ జయ రావు, ఎల్ఐసి నాయకులు వి.శ్రీదర్, డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** మణిపూర్‌లో జరిగిన అమానుష ఘటనకు నిరసనగా బంటుమిల్లి మండల ఎస్ఎఫ్ఐ, మహిళా సంఘం ఆధ్వర్యంలో బంటుమిల్లి జూనియర్ కాలేజీ విద్యార్థులతో ప్రదర్శన మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వపు ఎస్ఎఫ్ఐ నాయకులు లంకదాసుల అజయ్ గోష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బంటుమిల్లి మండలం మహిళా సంఘం కార్యదర్శి మాజేటి పద్మ మాట్లాడుతూ దేశంలో మహిళలపై దారుణాలు జరుగుతున్నాయని, ఎన్ని రకాల చట్టాలు వచ్చినా గాని మహిళల రక్షణ లేకుండా పోయిందని దానికి ఉదాహరణ మణిపూర్ లో జరిగిన ఆఘాయిత్యమన్నారు. పోలీసులు కళ్ళముందే మహిళలపై పెద్ద సంఖ్యలో గుంపులు గా సాామూహిక అత్యాచారం చేయడం అమానవీ యమన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళపై దారుణ జరుగుతున్నాయని, అయిన కు ఇవేవీ పట్టినట్టుగా ప్రపంచ దేశాలు శాంతి దూతగా మోదీ తిరుగుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లంక దాసుల అజయ్ గౌష్, సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, మహిళా సంఘం నాయకురాలు పొదిలి అనసూయ, ముల్లపర్రు సర్పంచి బొడ్డు మంగమ్మ, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బోడ్డు నాగరాజు, పొదులు వెంకన్న, వంగల రాజు జూనియర్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు మరియు స్టాఫ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు **ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి మండల సిపిఎం ఆధ్వర్యంలో శనివారం స్థానిక బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు వాకా రామచంద్రం మాట్లాడుతూ గత రెండు నెలలుగా మణిపూర్ లో మెజారిటీ హిందువుల గిరిజన తెగలపై జరిపిన మారణకాండలో వందలాది చర్చలు తగలబడ్డాయని, 150 మంది చనిపోయారని, 60 వేల మంది ప్రజలు నిరాశ్రయులు అయ్యారన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఇవేమి పట్టించకోకపోవడం దారుణమన్నారు. గిరిజన స్త్రీలను నగ్నంగా ఊరేగిస్తూ పోలీసుల సమక్షంలో అత్యాచారం చేసి దేశానికి మచ్చ తెచ్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, సిపిఎం మండల కమిటీ సభ్యులు గంజాల రాధాకష్ణ, బొందలపాటి రామకష్ణ, బొందలపాటి సూరిబాబు, గోళ్ళ సాంబశివరావు, బళ్ళ కోటేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో గుడివాడ పట్టణంలోని రిషి కాలేజీ విద్యార్థినీలతో నిరసన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం, గుడివాడ పట్టణ ఐద్వా కార్యదర్శి రజనిలు మాట్లాడుతూ గత రెండు నెలలుగా మణిపూర్ లో జరుగుతున్నటువంటి హింస ఈనాడు దేశం మొత్తం సిగ్గుతో తలదించుకునే పరిస్థితికి దిగజారిందన్నారు. ఈ పరిస్థితికి పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనిని మండిపడ్డారు. రెండు తెగల మధ్య జరుగుతున్న హింసకాండపై ఏమాత్రం స్పందించని అసమర్థ ప్రధానమంత్రి ఈ దేశానికి ఉండడం బాధాకరమన్నారు. ఈ ఘటనపై పార్లమెంటులో చర్చకు పెట్టకపోవడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహిళా భద్రతకు ఇస్తున్నటువంటి ప్రాధాన్యత ఇదేనా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సమీర్, విద్యార్థినిలు పాల్గొన్నారు. **పామర్రు:** సిఐటియు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పామర్రు ఎన్టీఆర్ సర్కిల్ నందు నిరసన చేపట్టారు. 79 రోజులుగా మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మారణకాండను ప్రపంచానికి తెలియకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చర్యలను, నిర్లక్ష్యాన్ని, దేశం మొత్తం ఖండించాలని, ఏమితెలియట్టు పార్లమెంట్ వెలుపల దేశ ప్రధాని మొసలి కన్నీరు కార్చడం సిగ్గుచేటని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఓ గంగాధర్ ప్రసాద్ అన్నారు. మన రాష్ట్రంలో పాలక ప్రతిపక్ష పార్టీలు మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండము తీవ్రంగా ఖండించకపోవడం చాలా దురదష్టం అని కెవిపిఎస్ నాయకులు ఎం.విల్సన్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు నాగభూషణం, బిల్డింగ్ యూనియన్ రాష్ట్ర నాయకులు పెదబాబు, సిఐటియు మండల అధ్యక్షులు ఐ రాజు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కే ప్రసాద్, జువ్వనపూడి మేరమ్మ, చాట్ల నాంచారమ్మ, కొడమంచిలి వాణి పాల్గొన్నారు.

బంటుమిల్లిలో...

చల్లపల్లిలో...

గన్నవరంలో...

పామర్రులో...

విసిగి వేసారిన ఆశాలు

పని భారంతోపాటు అధికారుల వేధింపులతో విసిగి వేసారిన ఆశా వర్కర్లు భవిష్యత్‌లో తమ పోరాటాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించారు. చాలీచాలనీ వేతనాలు... ప్రభుత్వ ఉద్యోగుల పేరుతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు కోత విధించడం ఏమిటని ఆశా వర్కర్లు తీవ్రంగా మండిపడుతున్నారు. పెరిగిన ధరలకనుగుణంగా ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఆశా వర్కర్లుకు సంబంధం లేని ఏ ఇతర పనులు చేయించరాదని, ఆన్‌లైన్ పని భారాన్ని తగ్గించాలని తదితర డిమాండ్స్ పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఈనెల 18న విజయవాడ ధర్నా చౌక్, మచిలీపట్నంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం వద్ద పెద్దఎత్తున ధర్నాలు నిర్వహించారు. ఈ ధర్నాల్లో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల నలుమూలల నుంచి వందలాది మంది ఆశా వర్కర్లు పాల్గొని ప్రభుత్వం పట్ల వారి నిరసనను పెద్ద ఎత్తున వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆశా వర్కర్లు చేసిన నినాదాలు మారుమ్రోగాయి. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వంపై తాడో తేల్చుకుంటామని ఈ ధర్నాల్లో శపథం చేశారు. అలాగే వారి సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఆశా వర్కర్లు ధర్నాలకు వెళ్లడానికి వీలు లేదని, ఏ ఒక్కరినీ వెళ్లనీయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ఈనెల 18 నుంచి 26 వరకు జరిగే 0–5 సంవత్సరాల పిల్లలకు ఇమ్యునైజేషన్ కార్యక్రమం కింద టీకాలు వేయించే కార్యక్రమంలో ఆశా వర్కర్లు తప్పని సరిగా ఉండాలని కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ స్థాయి అధికారి ఆయా జిల్లాల అధికారులకు ఆదేశాలు జారీ చేసినా, వాటన్నింటినీ ఛేదించుకొని ఆశా వర్కర్లు భారీ సంఖ్యలో తరలి వచ్చి నిరసన తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని పేద గర్భిణీ/బాలింతలకు/ శిశువులకు గత 15 సంవత్సరాల నుంచి ఆరోగ్య సేవలందించడంలో ఆశా వర్కర్లు ఎనలేని సేవ చేస్తున్నా ప్రభుత్వం అన్ని విధాలుగా వారిని చిన్న చూపుచేస్తోంది. అధికారులకు అవసరమైన సమాచారం ఇవ్వడం,

7 వీక్షణం

అత్యవసర సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా వర్కర్లు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నా వారి పట్ల కనికరం ఉండటంలేదు. ఆశా వర్కర్లకు సంబంధం లేని పనులు చేయించడం, 4జి స్థానంలో 2 జి వంటి నాసిరకం ఫోన్లు ఇచ్చి ఆన్‌లైన్ వర్క్ చేయాల్సిందేనని అధికారులు బెదిరిస్తుండటం గ్రామాల్లో సర్వసాధారణమైంది. మారుమూల గ్రామాల్లో సైతం నాసిరకం ఫోన్లతో యాప్‌లు డౌన్‌లోడ్ కాకుంటే వేలాది రూపాయలు ఖర్చు చేసి, సొంత ఫోన్లు కొనుక్కొని వర్క్ పూర్తి చేయకుంటే వేతనాలు కట్ చేస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అధికారులకు అందుబాటులో ఉండాలని, ఫీల్డ్‌లోకి వెళ్లే ముందు, తిరిగి ఇంటికి వచ్చే ముందు సచివాలయాలకు వెళ్లి సంతకాలు పెట్టడమే కాక, అక్కడే గంటల తరబడి కూర్చోవాల్సి వస్తోంది. కనీసం ఆశా వర్కర్లుకు అనారోగ్యం వస్తే సెలవులు ఉండవు. ఆరోగ్యం బాగలేకపోయినా డ్యూటీ చేయాల్సిన పరిస్థితి నెలకొంటోంది. దీనికి తోడు పని భారం పెరగడంతో ఆశాలు తీవ్ర ఆందోళనకు గురై అనారోగ్యం బారిన పడుతున్నారు. అనారోగ్యం పాలైన ఆశా వర్కర్లు ఇటీవల కాలంలో మృత్యువాతపడుతున్నారు. 60 సంవత్సరాలు నిండిన ఆశా వర్కర్లను తొలగించే పరిస్థితి దేశంలో ఏరాష్ట్రంలో లేకపోయినప్పటికీ, ఈ రాష్ట్రంలో వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వారిని తొలగిస్తోంది, అయినా ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండానే, కనీసంగా ఒక్క శాలువా కూడా కప్పకుండా ఉత్తచేతులతోనే ఇంటి దారి పట్టిస్తుందని ఆశాలు ఆందోళన చెందుతు న్నారు. ఆశా వర్కర్లకు ఇచ్చే రూ. పది వేలు గౌరవ వేతనం కూడా రెండు సార్లుగా ఇస్తూ ...ప్రభుత్వ ఉద్యోగులనే పేరుతో సంక్షేమ పథకాలకు కోత పెడుతున్నారు. మరో విచిత్రకరమైన విషయం ఏమిటంటే ప్రభుత్వం ఇచ్చిన రెండు వేలు ఖరీదు చేసే ఫోన్ పోతే పనిష్మెంట్ రూపంలో రూ.10 వేలు కట్టించుకుంచు కోవడం. ఇలా అన్ని రకాలుగా ప్రభుత్వం తమను వేధింపులకు గురిచేస్తోందని ఆశాలు కుంగిపోతున్నారు. ఈ నేపథ్యంలో తమకు నాణ్యమైన సెల్‌ఫోన్లు, 4 జి సిమ్స్ ఇవ్వాలని, శిక్షణ ఇవ్వాలని, తమను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశా వర్కర్లు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

- వి.హెచ్.రాజు

మానసిక సమస్యలకు ఆధునిక చికిత్స

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మందులు, కౌన్సిలింగ్‌కు లొంగని దీర్ఘకాలిక మానసిక సమస్య లకు అధునాతన చికిత్స అందించేందుకు ఇండ్లాస్ న్యూరో మాడ్యులేషన్ క్లిని క్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ప్రముఖ మానసిక వైద్య నిపుణులు, ఇండ్లాస్ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ ఇండ్ల రామ సుబ్బా రెడ్డి తెలిపారు. సూర్యారావుపేటలోని దేవి ఆయిల్ మిల్ రోడ్‌లో గల హాస్పిటల్లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్రెషన్, ఓసిడి వంటి మొండి వ్యాధులకు అత్యుత్తమ చికిత్స అందించనున్నట్లు తెలిపారు. అమెరికన్ ఎఫ్‌డిఎ అనుమతి పొందిన డెన్మార్క్‌కు చెందిన 'ఆర్‌టిఎంఎస్' పరికరం తెలుగు రాష్ట్రాల్లో మొదటిసారిగా ఇండ్లాస్ క్లినిక్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నూతన క్లినిక్‌ను ఆదివారం ఉదయం 10 గంటలకు వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి. కష్ణ బాబు ప్రారంభిస్తారని తెలిపారు.

మాట్లాడుతున్న డాక్టర్ రామసుబ్బారెడ్డి

కీళ్ల సంరక్షణకు ట్రస్ట్ జాయింట్ సెంటర్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ప్రపంచ స్థాయి సాంకే తిక సదుపా యాల తో, దేశ విదేశాల్లో సుశిక్షితు లైన నిపు ణుల ఆధ్వర్యంలో, కీళ్ల సంరక్షణకు ప్రత్యేక కేంద్రంగా 'ట్రస్ట్ జాయింట్ సెంటర్'ను స్థాపించి నట్లు ప్రఖ్యాత ఆర్థోపెడిక్ సర్జన్, ట్రస్ట్ జాయింట్ సెంటర్ ఛైర్మన్ డాక్టర్ యు.వెంకట రమణ తెలిపారు. రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ యు.భార్గవరామ్ మాట్లాడుతూ ట్రస్ట్ జాయింట్ సెంటర్లోని ఆర్థో రోబోటిక్ విభాగం ద్వారా ఒక గంట కంటే తక్కువ సమయంలోనే కీళ్ల సమస్యలకు చికిత్సలను పూర్తిచేయవచ్చని, రోగి కూడా త్వరగా కోలుకుంటారని తెలిపారు. ఈ సమావేశంలో క్రిటికల్ కేర్, అనస్థీషియా నిపుణులు డాక్టర్ ఎన్. పావన ఫణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ రామసుబ్బారెడ్డి

మార్కెట్లోకి సోనీ వైర్ లెస్ స్పీకర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సోనీ కంపెనీ నుండి సరికొత్త కాంపాక్ట్ వైర్‌లెస్ స్పీకర్‌లను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సోనీ సెంటర్ ప్రతినిధి ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.జి.రోడ్డులోని సోనీ సెంటర్ నందు వైర్‌లెస్ స్పీకర్‌ల గురించి ఆయన తెలియచేశారు. సరికొత్త ఎస్‌ఆర్‌ఎస్ వైర్‌లెస్ స్పీకర్లు యువతను ఎంతగానో ఆకట్టుకునే విధంగా రూపొందించారని తెలిపారు. ఈస్పీకర్ మీరు ఏది వింటున్నా, ఎక్కడ నుండి వింటున్నా శక్తివంతమైన రీతిలో గదిని నింపే సౌండ్‌ను అందిస్తుందన్నారు. సోనీ ఉత్పత్తులు ధ్వని నాణ్యతను కొనసాగించడానికి మాత్రమే కాకుండా పర్యావరణాన్ని పరిగణలోకి తీసుకుని రూపొందించారని తెలిపారు. బాడీ, స్ట్రాప్ పాక్షికంగా రీసైకిల్ చేయబడిన ప్లాస్టిక్ మెటీరియల్‌నుండి తయారుచేశారని తెలిపారు. ఈస్పీకర్‌లు సోనీ రిటైల్ స్టోర్లలోనూ, సోనీ వరల్డ్ షోరూమ్ నందు ప్రధాన ఎలక్ట్రానిక్ స్టోర్‌లలోనూ అందుబాటులో ఉంటాయని తెలిపారు.

నేడు జీ ఛానల్‌లో వినోద, సినీ కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈనెల 23వ తేదీన జీ తెలుగు ఛానల్‌లో రావణాసుర సినిమాను టెలివిజన్ ద్వారా సాయంత్రం 6 గంటలకు ప్రసారం చేయనున్నట్లు ఛానల్ ప్రతినిధి రాజ్‌కుమార్ కె.ఒక ప్రకటనలో తెలిపారు. ఎప్పటికపుడు వినోదంను ప్రేక్షకులకు అందిస్తున్న జీ తెలుగు ఛానల్ సరికొత్తగా సినిమాలను, ధారావాహికలను అందిస్తున్నట్లు తెలిపారు. సుధీర్ వర్మ డైరెక్షన్‌లో రవితేజ హీరోగా రూపొందించిన ఈసినిమా ప్రేక్షకుల కోసం ప్రత్యేకంగా ప్రసారం చేస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో కూడా మరిన్ని వినోద కార్యక్రమాలను అందించనున్నట్లు తెలిపారు.

గోద్రెజ్ క్యాపిటల్ రుణాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గోద్రెజ్ గ్రూప్ యొక్క ఆర్థిక సేవల విభాగమైన గోద్రెజ్ క్యాపిటల్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల కోసం ప్రత్యేకంగా అన్ సెక్యూర్డ్ బిజినెస్ లోన్‌లను అందించనున్నట్లు సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మనీష్ షా తెలిపారు. ఎం.జి.రోడ్డులోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన వివరాలను తెలిపారు. గోద్రెజ్ క్యాపిటల్ వినూత్నమైన, సౌకర్యవంతమైన రీపేమెంట్ అవకాశాలను అందించనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి డిజిటలైజ్డ్ ప్రాసెస్, వేగవంతంగా మంజూరు చేయడం, రుణాలను అందించడం, 60 నెలల వరకు చెల్లించే అవకాశం, సకాలంలో తిరిగి చెల్లింపులపై రివార్డు ప్రోగ్రామ్‌లను కూడా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తమ సంస్థ 31 కీలకమైన మార్కెట్‌లలో వ్యాపార రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బ్యాంక్ ఆఫ్ బరోడా 116వ వ్యవస్థాపక దినోత్సవం సంద ర్భంగా బ్యాంక్ ఆఫ్ బరోడా యం.ఎస్. యం.ఇ బ్రాంచి నందు మేనేజర్ కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా సిబ్బంది, కస్టమర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా బ్రాంచి మేనేజర్ మాట్లాడుతూ 500 మంది కస్టమర్లకు క్లాత్ బ్యాగ్‌లను అందచేసినట్లు తెలిపారు. మద్దిపాడు హైస్కూల్లో ఐదు ఎలక్ట్రికల్ ఫ్యాన్లు, వాటర్ డిస్పెన్సర్‌ను అందచేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.

వరుణ్ మోటార్స్ త్రీ వీలర్స్ షోరూమ్ ప్రారంభం

వరుణ్ మోటార్స్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నగరంలోని బ్యాంక్ సెంటర్ నందు నూతనంగా వరుణ్ బజాజ్ త్రీ వీలర్ షోరూమ్‌ను శనివారం ఉదయం బజాజ్ ఆటో లిమిటెడ్ సేల్స్ రీజనల్ మేనేజర్ ఆర్.కేశవమూర్తి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల వాహనదారులను దృష్టిలో ఉంచుకుని షోరూమ్‌ను విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేల్స్ మేనేజర్ ప్రవీణ్ పరదేశి, సర్వీస్ రీజనల్ మేనేజర్ కె.చంద్రశేఖర్, ఏరియా సర్వీస్ మేనేజర్ కె.ప్రశాంత్, వరుణ్ మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.వి.సత్య నారాయణ, మేనేజర్ పి.రాజశేఖర్, సేల్స్ జనరల్ మేనేజర్ పద్మజ, సర్వీస్ జనరల్ మేనేజర్ గంగాధర్, త్రీ వీలర్ జనరల్ మేనేజర్ రాజశేఖర్ పలువురు పాల్గొన్నారు.

26న ఎడ్యుకేషన్ ఫెయిర్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : 26న నగరంలోని హెూటల్ ఫార్చ్యూన్ మురళీలో యూని ఎక్స్‌ఫర్ట్స్ ఆధ్వర్యంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను నిర్వహించనున్నట్లు సంస్థ అధినేత రాజేష్ తెలిపారు. నగరంలోని యూని ఎక్స్‌ఫర్ట్స్ కార్యాలయంలో విలేకరుల సమా వేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందన్నారు. యుఎస్‌ఎ, ఆస్ట్రేలియా, యుకె, కెనడా, దుబాయ్, జర్మనీ దేశాలకు చెందిన 60 విశ్వవిద్యాలయాలు నుండి ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. అక్కడి విద్యా విధానాలు, వివిధ విశ్వవిద్యాలయాలు అందిస్తున్న స్కాలర్‌షిప్ వివరాలు, ధరఖాస్తు ప్రక్రియ, వీసా, హాస్టల్ తదితర అన్ని విషయాలను ఈఎడ్యుకేషన్ ఫెయిర్ నందు తెలుసుకోవచ్చని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.